నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 3-1-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:124 పేజీలు:6 వెల: రూ.1/-

చురక

పదేళ్లుగా దేశంలో ప్రభుత్వం ప్రగతి తీరు ఉన్నోళ్లకు ఊడ్చిపెట్టె ఉద్దండమే దాని పేరు.

ప్రధాని తన యాప్ లో ప్రజలనుండి ప్రతిస్పందన ఏమున్నది కోరుతున్నా ఎటుచూసిన ఆక్రందన

-వేల్పుల నారాయణ
9440433475

నేడు హైదరాబాద్ లో తాగునీటి సరఫరాకు అంతరాయం

-ఉదయం 6 నుంచి 24 గంటల పాటు నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సి

హైదరాబాద్ జనవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); నగర ప్రజలు జనవరి 3వ తేదీన అప్రమత్తంగా ఉండాల్సి ఉంటుంది. ఎందుకంటే.. ఆరోజు నీటి సరఫరాకు అంతరాయం కలగనుంది. నగరంలోని పలు ప్రాంతాల్లో బుధవారం ఉదయం 6 నుంచి మొదలుకొని 24 గంటల పాటు తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ డ ఎస్బీ) తెలిపింది. కృష్ణా తాగునీటి సరఫరా ఫేజ్-1 ప్రాజెక్టులో భాగంగా.. సంతోష్ నగర్ వద్ద పైప్‌లైన్ జంక్షన్ పనుల నిర్వహించనున్నారు. ఈ కారణంగానే నీటి సరఫరాలో ఈ అంతరాయం ఏర్పడనుంది.ఈ పైప్‌లైన్ పనుల వల్ల పాతబస్తీలోని మీర్ ఆలం, కిషన్ బాగ్, సంతోష్ నగర్, వినయ్ నగర్, సైదాబాద్, చంచల్‌గూడ, యాకుత్‌పురా, మాదన్నపేట్, రియాసత్ నగర్, అలియాబాద్, బొగ్గుల కుంట, అఫ్జల్‌గంజ్, , నారాయణగూడ, అడిక్‌మెట్, శివం రోడ్, నల్లకుంట, చిలుకలగూడ, దిల్‌సుఖ్ నగర్ ఏరియాలకు జనవరి 3న తాగునీరు నిలిపివేయబడుతుంది. కొన్ని సమీప ప్రాంతాలకు కూడా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడొచ్చని అధికారులు చెప్తున్నారు. కాబట్టి.. నివాసితులు ముందుగానే తగినంత నీటిని నిల్వ చేసుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఊఓచిూ డ ూ అధికారులు సూచిస్తున్నారు.

బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిన కలిసిన సీపీఐ నాయకులు

హైదరాబాద్, జనవరి 2:సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీపీఐ నేతలు కూనంనేని సాంబశివ రావు, నారాయణ, చాడ వెంకట్ రెడ్డి, ఇతర నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు.

ప్రజలకు మేలు చేసే ప్రతి పనిలో ప్రభుత్వానికి తమ వంతు సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందన్నారు.

గజగజ వణికిస్తున్న చలి.. జనవరి 6 వరకు బడులకు మూత..!

హైదరాబాద్, జనవరి 2: ఉత్తరాది రాష్ట్రాలను చలి గజగజ వణికిస్తున్నది. ఉత్తరప్రదేశ్, జమ్ముకశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో చలి చంపేస్తున్నది. తెల్లవారుజామున, రాత్రి వేళల్లో అయితే జనం ఇంటి నుంచి కాలు పెట్టాలంటేనే భయంతో వణికిపోతున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి, లక్నో జిల్లాల్లో చలి ప్రభావం మరింత తీవ్రంగా ఉన్నది.తీవ్రమైన చలి, పొగమంచు కారణంగా వారణాసిలో ఇప్పటికే జనవరి 6 వరకు స్కూళ్లకు సెలవు ప్రకటించగా.. తాజాగా లక్నో జిల్లాలో కూడా స్కూళ్లను మూసేశారు. ఒకటి నుంచి 8వ తరగతి చదివే పిల్లలకు ఈ నెల 6 వరకు సెలవులు ప్రకటించారు. అయితే 9 నుంచి 12 వరకు చదువుతున్న పిల్లలకు సెలవులు ఇవ్వకపోయినా టైమింగ్స్‌లో మార్పులు చేశారు. వారికి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు తరగతులు బోధించనున్నారు.

పెట్రోల్, డీజిల్‌కు పోటెత్తిన వాహనాలు.. హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్ జామ్..!

హైదరాబాద్, జనవరి 2: హైదరాబాద్ నగరంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ట్రక్కు డ్రైవర్ల ఆందోళనల నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడింది. ఈ క్రమంలో నగరంలోని పలు బంకుల ఎదుట నో స్టాక్ బోర్డులు వెలిశాయి. క్రమంలో పెట్రోల్, డీజిల్ కోసం ఒక్కసారిగా రోడ్లపైకి వచ్చిన వేలాది వాహనాలు రోడ్లపైకి వచ్చాయి. పెట్రోల్ బంకుల ఎదుట వాహనాలు భారీగా బారులు తీరారు. ఒక్కసారిగా వాహనాలన్నీ రోడ్డెక్కడంతో పలుచోట్ల భారీగా ట్రాఫిక్ స్తంభించింది.

ఖైరతాబాద్ - లక్డీకపూల్ మార్గంలో రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. మెహదీపట్నం - లక్డీకపూల్ మార్గంలోనూ వాహనాలు స్తంభించాయి. పంజాగుట్ట - బేగంపేట మార్గంలోనూ భారీగా ట్రాఫిక్ జామ్ కాగా.. పంజాగుట్ట వంతెనపై నెమ్మదిగా వాహనాలు సాగుతున్నాయి. బంజారాహిల్స్, కూకట్‌పల్లితో పాటు పలు మార్గాల్లోనూ భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది.

ఇదిలా ఉండగా.. హిట్ అండ్ రన్ కేసుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకువచ్చింది. కొత్త నిబంధనలు వ్యతిరేకిస్తూ ట్రక్కు డ్రైవర్లు ఆందోళనకు దిగారు. ఆయిల్ ట్యాంకుల డ్రైవర్ల ధర్నాతో బంకుల వద్ద ఇంధన సరఫరా నిలిచిపోయింది. దేశవ్యాప్తంగా ఒక్కసారిగా ఇంధన ట్యాంకర్లు, ట్రక్కుల డ్రైవర్లు మెరుపు సమ్మెకు దిగారు. ఇంధన సరఫరా నిలిచిపోవడంతో బంకుల ఎదుట నోస్టాక్ బోర్డులు వెలిశాయి. కొరత వస్తుందనే భయంతో బంకులకు క్యూటిన వాహనదారులు క్యూకట్టారు. హైదరాబాద్‌తో చాలా రాష్ట్రాల్లో ఇంధన కొరత ఎదురవుతున్నది.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తా : ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

హైదరాబాద్, జనవరి 2: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలందరికీ అందేలా కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపాలిటీ 15వ వార్డులో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు.

ఈ సందర్భంగా లబ్దిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించేందుకు నిర్వహిస్తున్న ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డులు లేని వారు సైతం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అందేలా చూస్తానన్నారు.

అనంతరం మణికొండ పంచవటి కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మణికొండ మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ప్రజా పాలన కార్యక్రమం ముగిసిన తరువాత కాలనీలు, బస్తీలో పర్యటిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ కమిషనర్ ఫల్గుణ్‌కుమార్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్ బుదోళ్లు కావ్యశ్రీరాములు, వసంత్‌చౌహాన్, పద్మారావు, నవీన్‌కుమార్, శైలజ పాల్గొన్నారు.

రూ.3వేల కోట్లతో వికారాబాద్ జిల్లాను అభివృద్ధి చేస్తాం : స్పీకర్ ప్రసాద్‌కుమార్

హైదరాబాద్, జనవరి 2: వచ్చే ఐదు సంవత్సరాలలో మూడు వేల కోట్ల రూపాయల నిధులతో వికారాబాద్ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ భవనములో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోవు రోజులలో వికారాబాద్ నియోజకవర్గ ప్రజలందరికి అన్నలా ఉండి జిల్లాను అభివృద్ధి పరుస్తానని తెలిపారు.

దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ముందుగా రేషన్ కార్డులు అందజేసామని తెలియజేశారు. రేషన్ కార్డుల తర్వాత ఎన్నికలకు ముందు చెప్పినట్లు 6 గ్యారంటీలను అమలుపరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం, ఎంపీపీ చంద్రకళ, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, వికారాబాద్ నియోజకవర్గ ఎంపీపీలు, సర్పంచులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విరమించిన ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్లు

-తెలంగాణలో పెట్రోల్‌కు ఎలాంటి సమస్య లేదు
-రేపు ఎల్లుండి పెట్రోల్ బంక్‌లు బంద్ అంటూ వస్తున్న వార్తలు సరికాదు
-తెలంగాణ స్టేట్ పెట్రోల్ బంక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అమరేందర్ రెడ్డి

హైదరాబాద్ జనవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్లు ధర్నా విరమించారు. HP, BPCL, IOC కంపెనీలలో పెట్రోల్, డీజిల్ నింపుకొని ట్యాంకర్లతో డ్రైవర్లు బయలుదేరారు. కాసేపట్లో పెట్రోల్ బంకులకు ఆయిల్ ట్యాంకర్లు చేరుకోనున్నాయి. రాత్రిలోపు అన్ని బంకులలో యథావిధిగా ఇంధన నిల్వ ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది."తెలంగాణలో పెట్రోల్‌కు ఎలాంటి సమస్య లేదు. మెటల్ వెకిల్ యాక్ట్ సవరణలో భాగంగా నిరసన తెలిపింది నిజం. కానీ రేపు ఎల్లుండి పెట్రోల్ బంక్ లు బంద్ అంటూ వస్తున్న వార్తలు సరికాదు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది లేదు. అన్ని బంక్ లో పెట్రోల్ అందుబాటులో ఉంది. గాబరపడి ఎక్కువ మొత్తంలో ఎవరు పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయొద్దని మనవి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బంక్ ల్లో పెట్రోల్ లోడ్ అవుతుంది." అని తెలంగాణ స్టేట్ పెట్రోల్ బంక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అమరేందర్ రెడ్డి తెలిపారు.జూబ్లీహిల్స్ లో కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. పోలీసుల బందోబస్తు నడుమ పెట్రోల్ బంక్ వద్ద కాపలా ఉన్నారు. వాహనదారులు బాటిల్స్ నింపుకొని పోతున్నారు. రేపటి నుంచి పెట్రోల్, డీజిల్ దొరకదనే అపోహతో భారీగా క్యూ కట్టారు. వాహనదారులకు పోలీసులు నచ్చజెబుతున్నారు. ఒక్కొక్కరు మూడు, నాలుగు బాటిళ్లతో పెట్రోల్ నింపుకొని వెళుతున్నారు. పెట్రోల్ పోయించుకునే సమయంలో వాహనదారులు వాగ్వాదానికి దిగుతున్నారు. వాహనదారులకు పోలీసులు సర్ది చెపుతున్నారు

దరఖాస్తులకు కొరతలేదు.. ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం : మంత్రి పొన్నం

హైదరాబాద్, జనవరి 2:కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పనిసరిగా ఆమలు చేస్తామని రవాణాశాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. మంగళవారం మెహిదీపట్నం సర్కిల్ విజయనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ సెంటర్‌ను మంత్రి పరిశీలించారు. ఇప్పటి వరకు నగర వ్యాప్తంగా ఇప్పటి వరకు కంటోన్మెంట్‌తో పాటు 650 కేంద్రాలను ఏర్పాటు చేసి 9.92 లక్షల దరఖాస్తులు స్వీకరించామని మంత్రి వివరించారు.

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జీహెచ్ఎంసీ అధికారులు సమర్థవంతంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. పబ్లిక్ ఎక్కువ వచ్చినా ఇప్పుడున్న కౌంటర్ల కంటే అవసరం మేరకు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజాపాలనలో భాగస్వామ్యం కావాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జోనల్ కమిషనర్ వెంకటేష్ దొత్రే, ప్రత్యేక అధికారి, డిప్యూటీ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

రాజస్థాన్‌లో కుప్పకూలిన భవనం.. శిథిలాల కింద ఎవరైనా చిక్కుకుని ఉండొచ్చు.

న్యూఢిల్లీ, జనవరి 2:రాజస్థాన్ రాష్ట్రం అజ్మీర్ పట్టణంలో దర్గా ఏరియాలో ఓ పురాతన భవనం కుప్పకూలింది. బిల్డింగ్ ఒక్కసారిగా భారీ శబ్దంతో పేక మేడలా కూలినగానే స్థానికులు భయాందోళనకు గురయ్యారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

భవనం కుప్పకూలిన సమయంలో లోపల ఎవరైనా ఉన్నారా.. లేదా..? అనే వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెప్పారు.

భవన శిథిలాలను తొలగించిన తర్వాత పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

సావిత్రిబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకుని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : మంత్రి సీతక్క

హైదరాబాద్, జనవరి 2:చదువుల తల్లి సావిత్రిబాయిపూలే ను మహిళలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని రాష్ట్ర పంచాయత్‌రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. దేశంలోనే ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలిగా పనిచేసి మహిళల విద్యకోసం పోరాడిన సామాజిక విప్లవకారిణి అని కొనియాడారు. సావిత్రిబాయిపూలే ఉమెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్, తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో సావిత్రిబాయిపూలే 193వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క మాట్లాడారు. అంతకుముందు ఆమె భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, వ్యవస్థాపకురాలు బెల్లం మాధవిలతో కలసి జ్యోతి ప్రజ్వలనం చేసి సావిత్రిబాయిపూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటేస్తే డ్రైనేజీలో వేసినట్లే -బండి సంజయ్

కరీంనగర్, జనవరి 2: ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్సెస్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నినాదంతోనే రాబోయే పార్లమెంట్ ఎన్నికలు జరగబోతున్నాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చెప్పారు. దేశవ్యాప్తంగా ఏ సంస్థ సర్వే చేసినా 80 శాతానికిపైగా ప్రజలు మోదీనే మళ్లీ ప్రధానమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. అందులో భాగంగా ఈసారి ఢిల్లీకి వేసే ఓట్లన్నీ పువ్వు గుర్తుకేనని ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణలోనూ బీజేపీ 8 నుండి 12 ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంటుందని చెప్పారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు బాగోలేవని, ఉద్యోగుల జీతాలకు కూడా పైసల్లేవన్నారు. ఇగ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలతోపాటు సీఎం, మంత్రులు కొత్తగా ఇస్తున్న హామీల అమలు దేవుడెరగని చెప్పారు.

ఈరోజు కరీంనగర్ లోని శుభమంగళ గార్డెన్స్ లో బీజేపీ మండలాధ్యక్షులతోపాటు కొత్తగా ఎంపిక చేసిన మండల ఇంఛార్జీల సమావేశం జరిగింది. బండి సంజయ్ హాజరైన ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, అధికార ప్రతినిధి సీహెచ్.విఠల్, కార్యదర్శి బొమ్మ జయశ్రీ, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల ఇంఛార్జీలు మిసాల చంద్రయ్య, మోహన్ రెడ్డి, కరీంనగర్, రాజన్న జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణ, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో 4,565కి పెరిగిన క్రియాశీల కేసులు.. కొత్తగా 573 మందికి కొవిడ్ పాజిటివ్

న్యూఢిల్లీ, జనవరి 2: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. తాజాగా 500కు పైనే కొత్త కేసులు నమోదయ్యాయి. కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం 8 గంటల నుంచి మంగళవారం ఉదయం 8 గంటల వరకూ 24 గంటల వ్యవధిలో 573 కరోనా కేసులు బయటపడ్డాయి.

తాజా కేసులతో కలిపి దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 4,565కి పెరిగింది. ఇక నిన్న ఒక్కరోజే రెండు మరణాలు నమోదయ్యాయి. హర్యాణాలో ఒకరు, కర్ణాటకలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఇప్పటి వరకూ కొవిడ్ కారణంగా మరణించిన వారి సంఖ్య 5,33,366కి పెరిగింది. కొవిడ్ నుంచి కోలుకున్న వారి సంఖ్య 4,44,76,550గా ఉంది.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల, జనవరి 2: పదోన్నతుల ప్రక్రియ వేగవంతం చేసి ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేస్తాం. మూసిన బడులు తెరిపిస్తామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో మంగళవారం ఉపాధ్యాయులతో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి టీఆర్‌టీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రానికి నీళ్లు నిధులు నియామకాల్లో వివక్షపై అవగాహన పెంపొందించి, తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించారని తెలిపారు.

విద్య రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బోధన సిబ్బంది, మౌలిక వసతుల కల్పన ప్రభుత్వ బాధ్యత అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇటీవలే విద్యాశాఖ పై సమీక్ష నిర్వహించారని, ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ వేగవంతం చేసి ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు.

నేటి కందం- నేటికి అందం

రవిశాస్త్రి క్రికెటు నందున
ప్రవిమలముగ నొక రికార్డు రచియింపంగన్
నవయుగమున నాయకుడని
భువియెల్లను మోకరిల్లి పూజలు చేసెన్

(3-1-1985 రవిశాస్త్రి క్రికెట్టులో ప్రపంచ రికార్డు స్థాపించినరోజు)

-రాధశ్రీ
సెల్:9494481210



అవినీతి రహిత సమాజ స్థాపన సాధ్యపడదా..!

ప్రపంచవ్యాప్తంగా మానవాళి ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యల్లో అవినీతి ప్రధానమైంది. అవినీతి కనుపించని సమాజం లేదు. అవినీతి రహిత దేశం కరువు. నైతికత నలిగిపోతున్నది. నీతి నీరుగారి పోతున్నదా. పారదర్శకత పలుచబడుతున్నది. మానవీయత మంటగలుస్తున్నది. అక్రమార్కులు పేట్రేగా పోతున్నారు. లంచగొండుతనం రాజ్యమేలుతున్నది. ఆకలి కన్న తీవ్రమైన సమస్యగా అవినీతి నిలబడి ఉన్నది. లంచం ఇవ్వనిదే ఫైలు కదలనంటున్నది. అమ్యామ్యాల మేతతో అక్రమార్కులు బలిసి పోతున్నారు. అక్రమార్జనలే నవ్య నాగరికత అవుతున్నది. అధికారం అవినీతికి రాచబాట అయ్యింది. కీచక రాజకీయ నాయకుల ఆదేశాలే అలిఖిత చట్టాలు అయ్యాయి. నీతిమంతుడు చేతకాని వాడుగా పరిగణించబడుతున్నాడు. అవినీతి, లంచగొండితనం అనేవి సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్యలుగా అవతరించాయి. అవినీతి రహిత సమాజ స్థాపనకు పూనుకోవడం, మూలాలను అన్వేషించడం, అక్రమార్కులను శిక్షించడం, చట్టాలను రూపొందించి కఠినంగా అమలుపరచడం లాంటి పలు అంశాలను చర్చించే ఐరాస వేదికగా "అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినాన్ని" ప్రతి ఏట 09 డిసెంబర్‌న 2005 నుంచి పాటించుట ఆనవాయితీగా మారింది.

రాజ్యమేలుతున్న అవినీతి చెదలు:

ఐరాస గణాంకాల ప్రకారం ప్రతి ఏట 1 ట్రిలియన్ డాలర్లు అవినీతిపరుల జేబులకు చేరుతూ, 2.6 ట్రిలియన్ డాలర్లు అక్రమ మార్గంలో దోపిడీ చేయబడుతున్నాయి. ప్రపంచ జిడిపిలో 5 శాతం వరకు అవినీతిపరుల చేతులు మారుతున్నది. మానవాళి సమగ్రాభివృద్ధికి ప్రధాన అవరోధంగా నిలుస్తున్న అవినీతి అంతానికి ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, బాధ్యతగల పౌరులు, ప్రైవేట్ సంస్థలు తమవంతు చేయూతను ఇవ్వాలి. అవినీతి పెరిగితే పేదరికం, అశాంతి, హింస, ఆర్థిక మందగమనం, నేర ప్రవృత్తి, ఆకలి చావులు, ఆర్థిక అసమానతలు రాజ్యమేలుతాయని చరిత్ర బోధిస్తున్నది. నేర చరితులే నవ నాయకులుగా అవతారమెత్తుతున్నారు. అవినీతితో ప్రజాస్వామ్యం పరిహసించబడడం, ప్రభుత్వాలు అస్థిరత్వం పాలుకావడం, దేశ ప్రగతి తిరోగమన దిశగా కదలడం జరుగుతాయి. చట్టాల లొసుగుల్ని గమనించడం, రంధ్రాన్వేషణ చేయడం, అధికారంతో రక్షణ పొందడం, పౌరుల అవసరాలను అలుసుగా తీసుకోవడం, ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి, లంచం తీసుకోవడం, భావ కాలుష్యం లాంటివి అవినీతి దురాచారాలుగానే పరిగణించబడతాయి. అవినీతి, అధికార దుర్వినియోగాలు వ్యక్తి స్వేచ్ఛ, ఆరోగ్యం, జీవన ప్రమాణాలు, మానవ హక్కులు, సామాజిక న్యాయం, ప్రభుత్వ పాలన, సమాజ భవిష్యత్తులకు విఘాతంగా మారుతున్నాయి.

ప్రపంచ దేశాల 'కరప్షన్ పర్‌సెప్షన్ ఇండెక్స్, సిపిఐ':

ప్రపంచ దేశాల్లో అవినీతిని కొలువడానికి "కరప్షన్ పర్‌సెప్షన్ ఇండెక్స్ (సిపిఐ)" సూచిక ద్వారా నిర్ణయించి పోలుస్తారు. సిపిఐ 100 ఉన్న దేశాన్ని అవినీతిరహిత దేశంగా, 0 ఉన్న దేశాన్ని అత్యంత అవినీతి కలిగిన దేశంగా వర్గీకరిస్తారు. సిపిఐ వివరాల ప్రకారం డెన్మార్క్ (సిపిఐ 88), న్యూజీలాండ్ (88), ఫిన్‌లాండ్ (88), సింగపూర్ (85), స్వీడెన్(85), నార్వే (85), స్విస్ (84), నెథర్‌లాండ్(82), జర్మనీ (80)లు అవినీతి అతి తక్కువగా ఉన్న దేశాలుగా తొలి 10 స్థానాలను దక్కించుకున్నాయి. అవినీతి అధికంగా ఉన్న దేశాలుగా ఇండియా (40), శ్రీలంక (37), నేపాల్ (33), పాకిస్థాన్(28)లతో పాటు అత్యంత అవినీతి కలిగిన దేశాలుగా దక్షిణ సూడాన్ (సిపిఐ 11), సిరియా (13), సొమాలియా(13), వెనుజులా(14), నార్థ్ కొరియా(16), అఫ్ఘానిస్థాన్(16), లిబియా(17) దేశాలు జాబితాలో చివరన ఉన్నాయి. మె?త్రం 180 ప్రపంచ దేశాల జాబితాలో సిపిఐ జాబితాలో ఇండియాకు 85వ స్థానం లభించింది.

అవినీతి భారతం:

అవినీతి, లంచగొండితనం అధికంగా వ్యాపించిన భారతంలో నీతివంతమైన సమాజం మాయమైపోయింది. దేశ ప్రగతి నిరోధకంగా అవినీతి చెదలు నిలుస్తున్నది. దేశం ఎదుర్కొంటున్న అధిక జనాభా, నిరుద్యోగం, అవిద్య, వాతావరణ కాలుష్యం, పేదరికం లాంటి సమస్యలకు అవినీతి కారణం అవుతున్నది. పోలీసు, రెవెన్యూ శాఖల్లో అవినీతి అనకొండలు బుసకొడుతున్నాయి. ప్రభుత్వ పథకాలు బడుగులకు చేరేసరికి సన్నబడుతున్నాయి. అక్రమార్కులను పట్టుకోవడం, లంచాల ఎర చూపి బయటపడడం సర్వసాధారణం అయ్యింది. అవినీతి వ్యతిరేక చట్టాలు మూలన పడి మూలుగుతున్నాయి. అధికారి నుంచి బంట్రోతు వరకు, వార్డు మెంబర్ నుంచి కేంద్ర మంత్రి వరకు అందరికీ అవినీతి మరకలు అంటుతూనే ఉన్నాయి. చేతులు తడపందే ఫైలు కదలనంటోంది. తూకంలో మోసాలు, నకిలీ సామాన్లు, పన్ను ఎగవేతలు, కల్తీ లీలలు, ఆన్‌లైన్ మోసాలు లాంటివి సామాజిక ఆరోగ్యానికి పట్టిన తెగులుగా అవతరించాయి.

నేర చరిత్రలే రాజకీయ నాయకుల అర్హతలు అయ్యాయి. భారత పార్లమెంటులో 50 శాతం వరకు యంపీలు నేర ఆరోపణలు కలిగి ఉన్నారని, 40 మంది నూతనంగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులు నేరారోపణలు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తున్నది. దేశవ్యాప్తంగా యంయల్‌ఏలు 4,442 కేసులను ఎదుర్కొంటున్నారు. అవినీతికి వ్యతిరేకంగా ఏకమవుతూ పోరు బాట పడదాం. నైతికత, పారదర్శకత, దేశభక్తి, చట్టాల పట్ల గౌరవం, జవాబుదారీతనం, అంకిత భావం పెరగాలి. నీతివంతమైన భారత నిర్మాణానికి మనందరం పూనుకుందాం, అవినీతి రహిత

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

ఎనిమిది ప్రధాన పరిశ్రమలతో పోలిస్తే

2023 నవంబర్‌లో 10.9% వృద్ధిని సాధించిన బొగ్గు రంగం

న్యూఢిల్లీ, జనవరి 2:కేంద్ర వాణిజ్యం ఉ పరిశ్రమల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా సమాచారం ప్రకారం, 2023 నవంబర్‌లో, ఎనిమిది ప్రధాన పరిశ్రమలతో పోలిస్తే బొగ్గు రంగం సూచీ 10.9% (తాత్కాలిక) వృద్ధిని సాధించింది. బొగ్గు రంగం 2023 నవంబర్‌లో 185.7 పాయింట్లను సాధించింది, గత ఏడాది ఇదే సమయంలో 167.5 పాయింట్లతో నిలిచింది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే, 2023 ఏప్రిల్-నవంబర్ కాలంలో బొగ్గు రంగం మొత్తం సూచీ 12.8%కు పెరిగింది.

తాజా సమాచారం ప్రకారం, గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే, ఎనిమిది ప్రధాన పరిశ్రమల సంయుక్త సూచీ 2023 నవంబర్‌లో 7.8% (తాత్కాలిక) పెరుగుదలను చూపింది.

ఐసీఐ ఎనిమిది ప్రధాన పరిశ్రమల పనితీరును సంయుక్తంగా, విడివిడిగా సూచిస్తుంది. ఆ రంగాలు సిమెంట్, బొగ్గు, ముడి చమురు, విద్యుత్, ఎరువులు, సహజ వాయువు, శుద్ధి చేసిన ఉత్పత్తులు, ఉక్కు.

2023 నవంబర్‌లో, బొగ్గు పరిశ్రమ సూచీలో వృద్ధి ప్రధానంగా బొగ్గు ఉత్పత్తి వల్ల సాధ్యమైంది. ఆ నెలలో బొగ్గు ఉత్పత్తి 84.52 మిలియన్ టన్నులకు చేరుకుంది. గత సంవత్సరం ఇదే నెలలో 76.16 మెట్రిక్ టన్నులను అధిగమించింది, 10.97% పెరుగుదలను సాధించింది. వివిధ వ్యూహాత్మక కార్యక్రమాల ద్వారా ఈ వృద్ధిని పెంచడంలో బొగ్గు మంత్రిత్వ శాఖ కీలక పాత్ర పోషించింది. వాణిజ్య బొగ్గు గనుల వేలం ద్వారా దేశీయ ఉత్పత్తిని పెంచడం, మూసేసిన గనులను తిరిగి తెరవడం, గనుల అభివృద్ధి ఉ నిర్వహణ సంస్థలను ప్రోత్సహించడం వంటివి చేసింది.

బొగ్గు రంగంలో కనిపించిన గణనీయమైన వృద్ధి, ఎనిమిది ప్రధాన పరిశ్రమల మొత్తం వృద్ధి కోసం అందించిన సహకారం బొగ్గు మంత్రిత్వ శాఖ చేపట్టిన నిరంతర కార్యక్రమాలకు నిదర్శనం. ఈ ప్రయత్నాలు ఆత్మనిర్భర్ భారత్ దృక్పథానికి అనుగుణంగా సాగాయి, స్వయం సమృద్ధి ఉ దేశ ఇంధన భద్రతను కల్పిస్తూ దేశాభివృద్ధికి దోహదం చేశాయి.

పారిశుద్ధ్య కార్మికుల సమ్మె జన సేన మద్దతు .. దీక్షలో కూర్చుని సంఘీభావం తెలిపిన నాదెండ్ల మనోహర్

అమరావతి, జనవరి 2: : ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి గతంలో నాయకులు పాద యాత్రలు చేస్తే ఈ ముఖ్యమంత్రి మాత్రం అబద్ధాలు చెప్పడానికి, ప్రజలను మోసం చేయడానికి పాదయాత్ర చేశారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. తెనాలిలో పారిశుధ్య కార్మికులు చేపట్టిన దీక్షకు మంగళ వారం మనోహర్ జనసేన పార్టీ తరఫున సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాదెండ్ల మాట్లాడుతూ అడిగి అడిగి అలసిపోయిన తరువాతే పారిశుధ్య కార్మికులు తమ హక్కుల కోసం రోడ్డెక్కారని అన్నారు.

నిత్యం పట్టణ పరిశుభ్రత కోసం వారి ప్రాణాలను పణంగాపెట్టి పని చేసే పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. కార్మికులు 8 రోజులుగా దీక్షలు చేస్తున్నా స్పందించని ప్రభుత్వం? స్పందనలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. నిజంగా ఇది మనసున్న ప్రభుత్వమే అయితే కార్మికులతో కూర్చొని మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపేదని చెప్పారు. వచ్చేది జనసేన-తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వమేనని, పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి జీవితాల్లో వెలుగులు నింపే విధంగా, సమాజంలో గౌరవంగా జీవించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండారు రవికాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ బేగ్, జనసేన నాయకులు హరిదాసు గౌరీశంకర్, పసుపులేటి మురళీకృష్ణ, సి.ఐ.టి.యు. వర్కర్స్ ప్రెసిడెంట్ మంగళగిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అస్సాంలోని గౌహతిలో అష్టలక్ష్మి హాట్ & అనుభవ కేంద్రాన్ని

నెలకొల్పనున్న ఈశాన్య హస్తకళలు,చేనేత అభివృద్ధి సంస్థ

న్యూఢిల్లీ, జనవరి 2:ఈశాన్య ప్రాంతానికి చెందిన దేశీయ కళలను అభివృద్ధి చేయడానికి, ప్రోత్సహించడానికి ఈశాన్య హస్తకళలు,చేనేత అభివృద్ధి సంస్థ కార్యక్రమాలు అమలు చేస్తోంది. మార్కెట్‌లు , వినియోగదారులకు హస్తకళాకారులను చేరువ చేయడం ద్వారా హస్తకళాకారుల ఆర్థిక, సాంస్కృతిక మరియు సామాజిక అభివృద్ధికి కృషి చేస్తున్న ఈశాన్య హస్తకళలు,చేనేత అభివృద్ధి సంస్థ వారసత్వ సాంస్కృతిక విలువలను ప్రజలకు పరిచయం చేస్తోంది.

ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర రాష్ట్రాల్లో ఈశాన్య హస్తకళలు,చేనేత అభివృద్ధి సంస్థ కార్యక్రమాలు జరుగుతున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర రాష్ట్రాలకు చెందిన అనేక రకాల ఉత్పత్తులను అందిస్తుంది. ఈ సంస్థ కళాకారుల తయారు చేసిన హస్తకళలు, నేత కార్మికులు నేసిన చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి ప్రజలకు విక్రయిస్తోంది. ప్రదర్శనలు మరియు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వాణిజ్య ప్రదర్శనల ద్వారా వివిధ మార్కెట్లలో ఈశాన్య ప్రాంత ఉత్పత్తులను పరిచయం చేస్తోంది. కళాకారులు, చేనేత కార్మికుల నైపుణ్యం , జ్ఞానాన్ని పెంపొందించడానికి శిక్షణా కార్యక్రమాలు, సదస్సులను ఈశాన్య హస్తకళలు,చేనేత అభివృద్ధి సంస్థ నిర్వహిస్తోంది.

హస్త కళాకారులు, చేనేత కార్మికుల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న కార్యక్రమాల్లో భాగంగా 7.6 కోట్ల రూపాయల ఖర్చుతో గౌహతిలో అష్టలక్ష్మి హాట్ , ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఈశాన్య హస్తకళలు,చేనేత అభివృద్ధి సంస్థ నిర్ణయించింది. దీనిలో 24 శాశ్వత స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తారు. అన్ని ఈశాన్య రాష్ట్రాలకు చెందిన కళాకారులకు అష్టలక్ష్మి హాట్ , ఎక్స్‌పీరియన్స్ సెంటర్ మార్కెట్ సౌకర్యాలు అందిస్తుంది. ఇతర పాటల నుంచి వచ్చే కళాకారులకు వసతి కల్పించడానికి వసతి సౌకర్యాలు అభివృద్ధి చేస్తారు.

ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ పార్క్, ముషల్పూర్, బక్సా (అస్సాం)లో 14.92 రూపాయల ఖర్చుతో ఈఆర్ఐ సిల్క్ స్పిన్నింగ్ ప్లాంట్‌ను అభివృద్ధి చేయాలని ఈశాన్య హస్తకళలు,చేనేత అభివృద్ధి సంస్థ నిర్ణయించింది. ఏర్పాటు చేస్తోంది. దీనివల్ల 375 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయి. 25,003 కుటుంబాలు పరోక్ష ఉపాధి అవకాశాలు పొందుతాయి. ప్లాంట్ రోజుకు 450 కిలోల ఈఆర్ఐ సిల్క్ నూలు ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

డిజిటలైజేషన్, ప్రామాణీకరణ, ట్రేస్‌బిలిటీ ద్వారా ఈశాన్య హస్తకళలు,చేనేత అభివృద్ధి సంస్థ మార్కెట్ అవకాశాలను అభివృద్ధిని చేస్తోంది. దీనికోసం ఈశాన్య రాష్ట్రాల్లో (సిక్కిం మినహాయించి)10,000 మంది నేత కార్మికులకు ప్రయోజనం కలిగించడానికి 14.92 కోట్ల వ్యయంతో కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. ఈశాన్య హస్తకళలు,చేనేత అభివృద్ధి సంస్థ అమలు చేస్తున్న కార్యక్రమాల వల్ల రాబోయే 2-3 సంవత్సరాలలో నేత కార్మికుల ఆదాయంలో 20-30% పెరుగుదల ఉంటుందని అంచనా వేయబడింది. ప్రాజెక్టు అమలులో భాగంగా సిక్కిం మినహా ఈశాన్య రాష్ట్రాలకు చెందిన 10,000 మందికి పైగా క్రియాశీల మగ్గం నేత కార్మికులను ఈశాన్య హస్తకళలు,చేనేత అభివృద్ధి సంస్థ గుర్తించింది.

ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న యాఖఎఖీఇ పథకం కింద ఆభరణాలు, హస్తకళ ఇంక్యుబేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ఈశాన్య హస్తకళలు,చేనేత అభివృద్ధి సంస్థకు అనుమతులు లభించాయి. 1.9 కోట్ల రూపాయల ఖర్చుతో ఆభరణాలు, హస్తకళల ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు అవుతుంది.

సైకిల్ - గ్లాస్ గుర్తులతో తెలుగుదేశం కొత్త లోగో..

అమరావతి, జనవరి 2: ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ వరుస కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్తోంది.. జగన్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లటమే లక్ష్యంగా రేపటి నుంచి "రా కదలి రా!" పేరిట తెలుగుదేశం కార్యక్రమాలు నిర్వహించబోతోంది.. ఈ నేపథ్యంలో తెలుగుదేశం- జనసేన ఎన్నికల గుర్తులతో సరికొత్త లోగో విడుదల చేశారు.. తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఈరోజు ఆ పార్టీ ఎపి శాఖ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు.

.ఇది ఇలా ఉంటే పంచాయితీల సమస్యలపై రేపు సర్పంచులతో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించనున్నారు. బీసీలకు జరిగిన అన్యాయంపై 4వ తేదీన జయహో బీసీ పేరిట రాష్ట్ర స్థాయి సదస్సుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు 5వ తేదీ నుంచి 29 వరకూ అన్ని 22 పార్లమెంట్ స్థానాల్లో చంద్రబాబు బహిరంగ సభలు నిర్వహిస్తారు.. 5న ఒంగోలు, 6న విజయవాడ, నరసాపురం పార్లమెంట్ పరిధిలో సభలు, 18న ఎన్టీర్ వర్ధంతి సందర్భంగా గుడివాడలో భారీ బహిరంగ సభ ఏర్పాట్లలోమునిగిపోయారు పార్టీ నేతలు.

విధులలో చేరకుంటే తొలగింపే.. అంగన్వాడీలకు అల్టిమేటమ్ ..

అమరావతి, జనవరి 2: అంగన్‌వాడీలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అల్టిమేటం జారీ చేసింది. సమ్మె పేరుతో విధుల కానీ వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించింది. విధులకు హాజరుకానీ అంగన్‌వాడీల వివరాలు సేకరించాలని సంబంధిత శాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం అల్టిమేటం జారీ చేయడంపై అంగన్‌వాడీలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

కాగా, జీతాలు పెంచాలంటూ గత 20 రోజులుగా అంగన్‌వాడీలు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తోన్న విషయం తెలిసిందే.

చీఫ్ ఆఫ్ మెటీరియల్‌గా బాధ్యతలు స్వీకరించిన వైస్ అడ్మిరల్ కిరణ్ దేశ్‌ముఖ్

న్యూఢిల్లీ, జనవరి 2:ఏవీఏ స్ఎం, వీఎస్ఎం, వైస్ అడ్మిరల్ కిరణ్ దేశ్‌ముఖ్ 01 జనవరి 2024న చీఫ్ ఆఫ్ మెటీరియల్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన, ముంబై విశ్వవిద్యాలయంలోని వీజేటీఐ పూర్వ విద్యార్థి. 31 మార్చి 1986న భారత నౌకాదళంలో ఇంజినీర్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు. వైస్ అడ్మిరల్ దేశ్‌ముఖ్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ చేశారు, వెల్లింగ్టన్‌లోని డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజీ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఉద్యోగులు, సిబ్బంది, సామగ్రి విభాగాల్లో వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారు. రాజ్‌పుత్ తరగతి, దిల్లీ తరగతి, తేగ్ తరగతి నౌకల్లోనూ వివిధ హోదాల్లో సేవలు అందించారు. ఫ్లాగ్ ఆఫీసర్‌గా, నౌకాదళ ప్రధాన కార్యాలయంలో మెటీరియల్ (డాక్‌యార్డ్స్ ఉ రీఫిట్స్) ఉపాధిపతిగా పని చేశారు. చీఫ్ స్టాఫ్ ఆఫీసర్ (టెక్)/హెచ్‌క్యూఈఎన్‌సీ, విశాఖపట్నం నౌకాదళ డాక్‌యార్డ్ అడ్మిరల్ సూపరింటెండెంట్‌గా, విశాఖపట్నంలో నావల్ ప్రాజెక్టుల డైరెక్టర్ జనరల్‌గా, నౌకాదళ ప్రధాన కార్యాలయంలో యుద్ధ నౌకల తయారీ ఉ సేకరణల నియంత్రణాధికారిగానూ పని చేశారు. ఆయన సీడబ్ల్యూపీఏగా ఉన్న సమయంలో, మొదటి స్వదేశీ విమాన వాహక నౌక (ఐఏసీ-ఎ), స్వదేశీ విమాన వాహక నౌకలో మొదటి ఎలోసీఐ సేవలు అందించింది. ఆయన పని చేస్తున్న సమయంలో చాలా యుద్ధ నౌకలు ప్రారంభమయ్యాయి. వైస్ అడ్మిరల్ కిరణ్ దేశ్‌ముఖ్ విశిష్ట సేవకు గుర్తింపుగా, అడ్మిరల్‌కు విశిష్ట సేవ పతకం, అతి విశిష్ట సేవ పతకం లభించాయి.

ప్రముఖ న్యాయ పండితుడు, ప్రొఫెసరు శ్రీ వేద్ ప్రకాశ్ నందా

కన్నుమూత పట్ల సంతాపాన్ని తెలిపిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 2:ప్రముఖ వకీలు, ప్రొఫెసరు శ్రీ వేద్ ప్రకాశ్ నందా కన్నుమూత పట్ల ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ తీవ్ర దుఃఖాన్ని వ్యక్తం చేశారు. ప్రొఫెసరు శ్రీ వేద్ ప్రకాశ్ నందా యొక్క కృషి చట్ట సంబంధి విద్య రంగం పట్ల ఆయన యొక్క పటుతరమైన నిబద్ధతను పట్టి చూపుతున్నాయి అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

"విశిష్ట విద్యావేత్త ప్రొఫెసరు శ్రీ వేద్ ప్రకాశ్ నందా గారి మరణం తీవ్ర దుఃఖాన్ని కలిగించింది. చట్ట సంబంధి రంగం లో ఆయన చేసిన కృషి , చట్ట సంబంధి విద్య రంగానికి ఆయన అందించిన తోడ్పాటు లు అమూల్యమైనటువంటివి.

ఆయన కార్యాలు చట్ట సంబంధి విద్య పట్ల ఆయన కు గల దృఢమైన నిబద్ధత ను చాటి చెబుతున్నాయి. యుఎస్ఎ లో నివసిస్తున్న భారతదేశ ప్రవాసి సముదాయం లో ఆయన ఒక ప్రముఖ సభ్యుడు గా కూడా వ్యవహరించారు; అంతేకాకుండా భారతదేశం-యుఎస్ఎ సంబంధాలు దృఢం గా ఉండాలి అని ఆయన నొక్కి చెప్పారు.

ఆయన కుటుంబాని కి మరియు ఆయన మిత్రుల కు ఇదే నా సంతాపం. ఓమ్ శాంతి." అని పేర్కొన్నారు.

అమెరికాలో రోడ్డు ప్రమాదం..అమలాపురానికి చేరిన అయిదు మృతదేహాలు ..

అమరావతి, జనవరి 2:అమెరికాలోని టెక్సాస్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో అమలాపురానికి చెందిన ఐదుగురు మృతిచెందారు.. ఒకే కుటంబానికి చెందిన ఐదుగురు మృతిచెందడంతో స్థానికంగా విషాదఛాయలు అలుముకున్నాయి.. మృతులు ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ చిన్నాన కుటుంబ సభ్యులు.. ఎమ్మెల్యే చిన్నాన్న, చిన్నమ్మ, వాళ్ల కుమార్తె, మనవడు, మనవరాలు కూడా ఈ ప్రమాదంలో ప్రాణాలు విడిచారు.. పొన్నాడ నాగేశ్వరరావు (68) సీతా మహాలక్ష్మి (65), నవీన (38), కృతిక్ (11), నిషిధ (9).. మృతదేహాలు ఈ రోజు అమలాపురం హౌసింగ్ బోర్డులో ఉంటున్న ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ ఇంటికి చేర్చారు.. ఒక్కసారిగా ఆ మృతదేహాలను చూసి బోరున

విలపించారు ఎమ్మెల్యే పొన్నాడ సతీష్.. కుటుంబ సభ్యులు, ఎమ్మెల్యే సతీష్ కన్నీరు మున్నీరుగా విలపించారు.. ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ వెక్కి వెక్కి ఏడ్చారు.. ఆయన్ని పార్టీ నేతలు, కుటుంబ సభ్యులు ఓదార్చారు..

కాగా, ఐదు రోజుల క్రితం టెక్సాస్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఎమ్మెల్యే సతీష్ కుటుంబ సభ్యులు ఐదుగురు దుర్మరణం చెందగా.. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మృతులు ఎమ్మెల్యే సతీష్ చిన్నాన్న నాగేశ్వరరావు కుటుంబసభ్యులు. నాగేశ్వరరావు చిన్న కుమార్తె నవీన గంగ, అల్లుడు లోకేష్‌తో పాటు ఇద్దరు పిల్లలు టెక్సాస్‌లో ఉంటున్నారు. 6 నెలల క్రితం అమలాపురం వచ్చిన కుమార్తె నవీనతో కలిసి తండ్రి నాగేశ్వరరావు, తల్లి సీతామహాలక్ష్మి అమెరికా వెళ్లారు.. అక్కడ జరిగిన ప్రమాదంలో నాగేశ్వరరావు, సీతామహాలక్ష్మి, కుమార్తె నవీనతో పాటు ఇద్దరు పిల్లలు మృతి చెందగా.. అల్లుడు లోకేష్ తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.. అతడి పరిస్థితి కూడా విషయంగా ఉన్నట్టు చెబుతున్నారు.. కానీ, ఒకేసారి ఐదుగురు కుటుంబసభ్యుల మృతితో అమలాపురంలో విషాదఛాయలు అలుముకున్నాయి.. మృతదేహాలకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ నివాళులర్పించారు.. ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుటుంబాన్ని పరామర్శించారు. రాజమండ్రి కోటిలింగాల ఘాట్ లో కుటుంబ సభ్యులతో కలిసి అంత్యక్రియలు నిర్వహించేందుకు ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ ఏర్పాట్లు చేశారు.

నార్త్ ఈస్టర్న్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ రూ.766.47 కోట్లు మంజూరు చేసి, ఈశాన్య ప్రాంతంలో 5338 ప్రాజెక్ట్ కోసం రూ.547.11 కోట్లు పంపిణీ

న్యూఢిల్లీ, జనవరి 2:ఈశాన్య ప్రాంతంలో కొత్త పారిశ్రామిక, సేవా రంగ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడంలో నార్త్ ఈస్టర్న్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్ఈడిఎఫ్ఐ) ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. విద్య, శిక్షణ ఫుడ్ ప్రాసెసింగ్, హ్యాండ్లూమ్స్, హస్తకళలు, హెల్త్‌కేర్, హోటళ్లు, టూరిజం, మైక్రోఫైనాన్స్ మొదలైన విభిన్న రంగాల్లో వరుసగా రూ.766.47 కోట్లు కేటాయింపులు చేయగా రూ.547.11 కోట్ల మొత్తం పంపిణీ చేసి, కార్పొరేషన్ 5,338 ప్రాజెక్ట్‌లకు 1, జనవరి 2023- 30 నవంబర్, 2023 మధ్య సహాయం చేసింది.

మైక్రో, స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్ఈ) రంగం అభివృద్ధి కోసం, సంభావ్య మొదటి తరం స్థానిక పారిశ్రామికవేత్తలను గుర్తించి, ప్రోత్సహించడానికి కార్పొరేషన్ చొరవ తీసుకుంది మరియు వారికి ఆచరణీయమైన పారిశ్రామిక ప్రాజెక్టులను ఏర్పాటు చేయడంలో సహాయపడటానికి సులభమైన నిబంధనలపై ఆర్థిక సహాయం అందించింది. మైక్రో, స్మాల్ ఎంటర్ప్రైజెస్ సెక్టార్ కింద కార్పొరేషన్ క్రెడిట్ పథకాలు రాయితీ వడ్డీ రేటుతో పొడిగించబడ్డాయి. అంతేకాకుండా, ఈ ప్రాంతంలో ఎంఎస్ఎంఈ, మైక్రోఫైనాన్స్ రంగాల ప్రమోషన్ మరియు అభివృద్ధికి ఎన్ఈడిఎఫ్ఐ కార్యక్రమాలు/కార్యకలాపాలను చేపడుతుంది.

ఎకో హెరిటేజ్ విల్లా మణిపూర్‌లోని ఇంఫాల్‌లో ఉన్న హోమ్‌స్టే గెస్ట్ హౌస్. ఎన్ఈడిఎఫ్ఐ దాని విస్తరణ కోసం నార్త్ ఈస్ట్ ఎంటర్‌ప్రెన్యూర్స్ డెవలప్‌మెంట్ స్కీమ్ (నీడ్స్) కింద ?10.00 లక్షలు మంజూరు చేసింది.

షాలోమ్ బైబిల్ హౌస్ అనేది నాగాలాండ్‌లోని కోహిమాలో ఉన్న ఒక సువార్త దుకాణం. ఎన్ఈడిఎఫ్ఐ దాని విస్తరణ కోసం ఉమెన్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ స్కీమ్ (వెడ్స్) కింద రూ.5.00 లక్షలు మంజూరు చేసింది.

తక్కువ-ఆదాయ వ్యక్తులకు రుణాలు ఇవ్వడానికి మైక్రో ఫైనాన్స్ ఇన్‌స్టిట్యూషన్‌లకు (ఎంఎఫ్ఐలు) హోల్‌సేల్ మైక్రో-క్రెడిట్ కోసం " ఎన్ఈడిఎఫ్ఐ మైక్రో ఫైనాన్స్ స్కీమ్" - రీజియన్‌లోని అన్‌సర్వ్ చేయని, వెనుకబడిన ప్రాంతాలలో అట్టడుగు స్థాయి చిన్న రుణగ్రహీతలకు సహాయం చేయడానికి; " ఎన్ఈడిఎఫ్ఐ మైక్రో-లెండింగ్ స్కీమ్" నేరుగా వ్యాపార కరస్పాండెంట్ల ద్వారా సూక్ష్మ వ్యాపారవేత్తలకు ఆర్థిక సహాయం అందించడానికి - వ్యవసాయ మరియు వ్యవసాయేతర రంగాలలో ఆదాయాన్ని సృష్టించే కార్యకలాపాల కోసం ప్రారంభించబడింది. సూచించిన కాలంలో, ఎన్ఎంఎఫ్ఎస్ కింద రూ.40.84 కోట్లు, రూ.1031.49 కోట్ల ఆర్థిక సహాయం అందించబడింది; ఎన్ఎంఎల్ఎస్ కింద 4265 మంది రుణగ్రహీతలకు రూ. 52.60 కోట్ల సహాయం అందించారు.

ఇవి తొమ్మిది లక్షల కంటే ఎక్కువ మంది లబ్ధిదారుల ఆర్థిక స్థితిని మెరుగుపరిచాయి, వీరిలో 90% కంటే ఎక్కువ మంది మహిళలు ఉన్నారు.

మణిపూర్ లోని తౌబల్ జిల్లాకు చెందిన శ్రీమతి వైఖోమ్ రాధారాణి దేవి, జఎఉ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి మైక్రో క్రెడిట్ లోన్ పొందారు. ఆమె క్లాత్-సెల్లింగ్ వెంచర్‌ను నడుపుతోంది.

దక్షిణ సిక్కింలోని నామ్చికి చెందిన శ్రీమతి ఖుష్బు ప్రధాన్, జఐంఅఊ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి మైక్రో క్రెడిట్ లోన్‌ను పొందారు. ఆమె కిరాణా దుకాణాన్ని నడుపుతున్నారు.

బస్సుల్లో మహిళల సీట్ల గొడవ.. ఇరువురి మహిళల భీకరమైన ఫైటింగ్

జహీరాబాద్ జనవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కిందట మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్న విషయం తెలిసిందే. అయితే బస్సుల్లో సీటు కోసం పలువురు మహిళలు గొడవలకు దిగుతున్నారు. ఈ పథకం ప్రకటించిన తర్వాత రాష్ట్రంలో తరచూ ఇలాంటి గొడవలు జరుగుతునే ఉన్నాయి. తాజాగా మరోసారి మహిళల మధ్య ఇలాంటి వాగ్వాదం చోటు చేసుకుంది. తెలంగాణ రాష్ట్రంలోని జహీరాబాద్ నుంచి సగ్గారెడ్డి వెళ్లే బస్సులో ఈ ఘటన జరిగినట్టుగా తెలుస్తోంది. బస్సులో మొదటగా ఓ మహిళ కర్చీఫ్ వేసింది. అయితే ఆ కర్చీఫ్‌ని తీసి వేరే మహిళ తన సీటులో కూర్చోంది. దీంతో కోపోద్రిక్తురాలైన మొదటి మహిళ ప్రయాణికురాలు.. ఆ తర్వాత సీటులో కూర్చున్న మహిళతో తగాదాకు దిగింది. ఇరువురి భీకరమైన ఫైటింగ్ జరిగింది. దీనికితోడు ఇద్దరి బంధువులు కూడా తీవ్రంగా కొట్టుకున్నారు. పలువురు మహిళలు ఒకరి జుట్టు ఒకరు పట్టుకుని మరి కొట్టుకున్నారు.

మహిళల గొడవ చూసి బస్సులో ఉన్న ఓ చిన్నారి బోరున విలపించింది. దీంతో బస్సులో ఉన్న మహిళల మధ్య ఘర్షణను ఆపేందుకు ఇతర ప్రయాణికులు ప్రయత్నించారు. కాసేపటి తర్వాత మహిళల మధ్య గొడవ సద్దు మనిగింది. అయితే.. ఆ బస్సులో ఉన్న కొంతమంది ప్రయాణికులు ఈ ఘటనను వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ వీడియో అన్ లైన్‌లో వైరల్‌గా మారింది.

నేటి నుంచి భవానీ దీక్షల విరమణ.. ఇంద్రకీలాద్రిపై భారీ ఏర్పాట్లు..

అమరావతి, జనవరి 2:విజయవాడ అమ్మ భవానీ దీక్షా విరమణలు రేపటి నుంచి జరుగనున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నలుమూలల నుంచి, తెలంగాణ, కర్ణాటక, ఒరిస్సాల నుంచి భారీ సంఖ్యలో భవానీలు వస్తారని అంచనా వేస్తున్నారు అధికారులు. దీంతో అధికారులు ఇంద్రకీలాద్రిపై భారీ ఏర్పాట్లు పూర్తి చేశారు.. ఈ మేరకు మూడు క్యూలైన్లు ఏర్పాటు చేశారు విజయవాడ దుర్గగుడి అధికారులు. దీక్షా విరమణలకు హోమగుండాలను ఏర్పాటు చేశారు. రేపు ఉదయం 6:30 గంటల నుంచీ భవానీ దీక్షా విరమణలు ప్రారంభమవుతాయి. పున్నమి, కృష్ణవేణి, సీతమ్మ పటదాలు ఘాట్లలో జల్లు స్నానాలకు ఏర్పాట్లు చేశారు అధికారులు. కేశఖండన శాల, క్లోక్ రూంలను సిద్ధం చేశారు. ప్రతి అరగంటకు ఉచిత బస్సు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

పారిశుధ్యం, భవానీల వస్త్రాల సేకరణ కోసం ఘాట్ ల వద్ద ప్రత్యేక ఏర్పాటు చేశారు. భవానీలకు అమ్మవారి కుంకుమ, అన్నప్రసాదం అందించనున్నారు విజయవాడ దుర్గగుడి అధికారులు, పాలకమండలి. మెడికల్ క్యాంపులను వినాయకుడి గుడి వద్ద నుంచీ, మెట్ల మార్గం వైపు, గిరిప్రదక్షిణ చేసే దగ్గర ఏర్పాటు చేశారు. క్యూలైన్లలో, గిరిప్రదక్షిణ మార్గంలో మజ్జిగ, పాలు, నీళ్ళు అందించనున్నారు విజయవాడ అమ్మవారి గుడి అధికారులు. మాల ధారణ విరమణ చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్నిఏర్పాట్లు చేసినట్లు కనకదుర్గమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో రామారావు లు తెలిపారు.

ముహూర్తం ఫిక్స్.. ఎల్లుండి కాంగ్రెస్‌లోకి షర్మిల

అమరావతి, జనవరి 2: వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు, ఏపీ సీఎం జగన్ సోదరి షర్మిల ఈ నెల 4న కాంగ్రెస్‌లో చేరబోతన్నట్టు కచ్చితమైన సమాచారం అందుతోంది. ఈ నెల 4వ తేదీన వైఎస్ షర్మిల ఢిల్లీకి వెళ్లనున్నారని సమాచారం. అదే రోజు వైఎస్సార్‌టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసి.. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సమక్షంలో షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు టాక్. ఆమెతో పాటు సుమారు మరో 40 మంది నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉంది.

తెలంగాణలో ఈమధ్య జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. ఆ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్న షర్మిల కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించారు. మంగళవారం ఉదయం షర్మిల తన పార్టీ నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో వైసీపీ విలీనంపై చర్చించారు. విలీనానికి అందరూ మద్దతు ప్రకటించడంతో ఆమె రేపు ఢిల్లీకి వెళ్లనున్నారు.. కాంగ్రెస్ పెద్దలను ఆమె కలువనున్నారు.. అక్కడే విలీన ప్రకటన చేయనున్నారు కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడంపై షర్మిల మాట్లాడుతూ కేసీఆర్ 9 ఏళ్ల పాలనలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయారని విమర్శించారు.

అందుకనే ఆయన మళ్లీ అధికారం లోకి రాకూడదని కోరుకున్నట్టు తెలిపారు. తాను పోటీ చేస్తే 55 నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌పై ప్రభావం చూపుతుందని, అదే జరిగితే తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్న ఉద్దేశంతో కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. కాగా, షర్మిల కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోబోతున్నారన్న వార్త ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో హీట్ పెంచింది. కాగా, కాంగ్రెస్ లో షర్మిల చేరిన వెంటనే ఎపి కాంగ్రెస్ పగ్గాలు అధిష్టానం అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి..

వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల కుటుంబ సమేతంగా కడప జిల్లాలోని ఇడుపులపాయకు వెళ్లారు. ఇడుపులపాయలో ఉన్న తన తండ్రి వైఎస్సార్? ఘాట్?ను దర్శించుకున్నారు. తన కుమారుడు రాజారెడ్డి వివాహం సందర్భంగా శుభలేఖలను తండ్రి సమాధి వద్ద ఉంచి ప్రార్థన చేశారు. అదేవిధంగా అట్లూరి ప్రియతో షర్మిల కుమారుడు రాజారెడ్డి వివాహం జరగనుంది. ఈ నెల 18న నిశ్చితార్థ వేడుక ఉంటుందని? ఫిబ్రవరి 17న వివాహ వేడుక జరగనుంది ఈ నేపథ్యంలో కాబోయే వధూవరులు, కుటుంబ సభ్యులతో కలిసి షర్మిల ఇడుపులపాయకు వెళ్లారు. వివాహ ఆహ్వాన తొలి పత్రికను తన తండ్రి సమాధి వద్ద ఉంచి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. మరోవైపు, అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసం చేసిన రాజారెడ్డి, ప్రియ చాలా కాలంగా ప్రేమలో ఉన్నట్టు తెలుస్తోంది. వీరి ప్రేమను ఇరు కుటుంబాల పెద్దలు అంగీకరించారు. ఇరు కుటుంబాల అంగీకారంతో వీరి వివాహం జరుగుతోంది.

సూర్య నమస్కార్ ప్రదర్శన MDNIY వద్ద వందలాది మంది యోగా ఔత్సాహికుల ఉనికిని ఆకర్షిస్తుంది

న్యూఢిల్లీ, జనవరి 2:మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా (MDNIY), ఆయుష్ మంత్రిత్వ శాఖ ఈరోజు జనవరి నాడు ఓఆఐఎజలో సామూహిక సూర్య నమస్కార్ ప్రదర్శనను నిర్వహించింది, ఇది విభిన్న జీవన రంగాలకు చెందిన వందలాది మంది యోగా ఔత్సాహికులను ఆకర్షించింది.

ఈ కార్యక్రమంలో ఆయుష్ మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ సత్యజిత్ పాల్, శ్రీమతి. విజయలక్ష్మి భరద్వాజ్, డైరెక్టర్, MDNIY . కార్యక్రమంలో సీనియర్ అధికారులు, సిబ్బంది, ఓఆఐఎజ విద్యార్థులు, యోగా ప్రియులు పాల్గొన్నారు.సూర్య నమస్కార్ అనేది ఆధ్యాత్మిక అభ్యాసం, ఆసనం, ప్రాణాయామం మరియు ధ్యాన పద్ధతులు. సూర్య నమస్కార్ యొక్క ప్రతి అడుగు దాని స్వంత మంత్రాన్ని కలిగి ఉంటుంది మరియు శరీరం యొక్క ముఖ్యమైన శక్తి (ప్రాణ) పై ప్రత్యక్ష ప్రాణాధార ప్రభావాన్ని కలిగి ఉంటుంది. సూర్య నమస్కార్ యొక్క రెగ్యులర్ అభ్యాసం మానసిక మరియు శారీరక డొమైన్లలో సమతుల్య శక్తి వ్యవస్థకు దారితీస్తుంది. ఈ క్రమం మనస్సు యొక్క ఏకాగ్రత మరియు నిశ్చలతను పెంపొందించడంతో పాటు కండరాలు మరియు అవయవాలను ప్రేరేపిస్తుంది. ఈ సూర్య నమస్కార్ సామూహిక ప్రదర్శన ఆయుష్ మంత్రిత్వ శాఖ 2023 జనవరి 1 నుండి 14 వరకు (దక్షిణాది నుండి ఉత్తర అర్ధగోళానికి సూర్యుని ప్రయాణాన్ని గుర్తుచేసుకో వడానికి మకర సక్రాంతి రోజున) వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాల శ్రేణిలో భాగం. భారతదేశం అంతటా సూర్య దేవాలయాలు.ఏకకాలంలో 108 ప్రదేశాలలో నిర్వహించబడిన విజయవంతమైన కార్యక్రమం మరియు గుజరాత్‌లో సూర్య నమస్కారాల కోసం గిన్నిస్ ప్రపంచ రికార్డును కైవసం చేసుకున్న తరువాత; MDNIY ఈ సిరీస్‌లో కొనసాగింపు కోసం రెండవ ఈవెంట్‌ను హోస్ట్ చేసింది.

సూర్య నమస్కార్ అనేది శరీరం మరియు మనస్సు యొక్క సమన్వయంతో 12 దశల్లో ప్రదర్శించబడే 8 ఆసనాల సమితి. ఇది ఉదయాన్నే (సూర్యోదయం) చేయడం మంచిది.

MDNIY వాతావరణంలో 500 మందికి పైగా యోగా సాధకులు సూర్య నమస్కారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దూరదర్శన్ కవర్ చేసింది మరియు ఆయుష్ మంత్రిత్వ శాఖ మరియు MDNIY యొక్క వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రసారం చేయబడింది.

విశాఖ గ్యాంగ్ రేప్ ఘటనపై మహిళా కమిషన్ సీరియస్

విశాఖపట్నం జనవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): విశాఖ గ్యాంగ్ రేప్ ఘటనపై మహిళా కమిషన్ సీరియస్ అయింది. విశాఖ జిల్లా గ్యాంగ్ రేప్ ఘటనపై మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్యాంగ్ రేప్ ఘటన కేసును మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించింది. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని, ఘటన పూర్తి వివరాలు తెలియజేయాలని విశాఖ పట్నం నగర పోలీస్ కమిషనర్‌కు మహిళా కమిషన్ లేఖ రాసింది. నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని మహిళా కమిషన్ ఆదేశించింది. బాధిత బాలిక వివరాల గోప్యత పాటించడంతో పాటు వైద్య సదుపాయం, రక్షణ కల్పించాలని మహిళా కమిషన్ ఆదేశించింది.

నవంబర్ 2023లో ఎనిమిది ప్రధాన పరిశ్రమలలో బొగ్గు రంగం 10.9% వృద్ధి

న్యూఢిల్లీ, జనవరి 2:వాణిజ్యం ఉ పరిశ్రమల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన డేటా ప్రకారం, నవంబర్ 2023 నెలలో ఎనిమిది ప్రధాన పరిశ్రమలలో బొగ్గు పరిశ్రమ సూచిక 10.9% (తాత్కాలిక) వృద్ధిని సాధించింది. బొగ్గు రంగం నవంబంలో 167.5 పాయింట్లతో పోలిస్తే 185.7 పాయింట్లను సాధించింది. ఏప్రిల్-నవంబర్, 2023-24 మధ్య కాలంలో బొగ్గు రంగ సంచిత సూచీ అంతకు ముందు సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 12.8% పెరిగింది.

గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే నవంబర్ 2023లో ఎనిమిది ప్రధాన పరిశ్రమల సంయుక్త సూచిక 7.8% (తాత్కాలిక) పెరుగుదలను చూపించిందని తాజా డేటా సూచిస్తుంది. ICI ఎనిమిది ప్రధాన పరిశ్రమల సంయుక్త మరియు వ్యక్తిగత ఉత్పత్తి పనితీరును కొలుస్తుంది, అవి. సిమెంట్, బొగ్గు, ముడి చమురు, విద్యుత్, ఎరువులు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు మరియు ఉక్కు.

బొగ్గు పరిశ్రమ సూచీలో పెరుగుదల ప్రధానంగా నవంబర్ 2023 నెలలో బొగ్గు ఉత్పత్తి గణనీయంగా పెరగడం వల్ల 84.52 మిలియన్ టన్నుల కి చేరుకుంది, ఇది గత సంవత్సరం సంబంధిత నెలలో 76.16 ఓని అధిగమించింది. 10.97%వివిధ వ్యూహాత్మక కార్యక్రమాల ద్వారా ఈ వృద్ధిని నడపడంలో బొగ్గు మంత్రిత్వ శాఖ కీలక పాత్ర పోషించింది. వాణిజ్య బొగ్గు తవ్వకాల కోసం వేలం ఆధారిత పాలన ద్వారా దేశీయ ఉత్పత్తిని పెంపొందించడం, దేశీయ బొగ్గు ఉత్పత్తిని పెంచడానికి మైన్ డెవలపర్ కమ్ ఆపరేటర్లను (MDOలు) నిమగ్నం చేయడం మరియు బొగ్గు ఉత్పత్తిని పెంచడానికి ఆదాయ-భాగస్వామ్య నమూనాలో నిలిపివేయబడిన గనులను తిరిగి తెరవడం వంటివి ఉన్నాయి.బొగ్గు రంగం యొక్క గమనించదగ్గ వృద్ధి మరియు ఎనిమిది ప్రధాన పరిశ్రమల మొత్తం వృద్ధికి దాని సహకారం బొగ్గు మంత్రిత్వ శాఖ చేపట్టిన నిరంతర కార్యక్రమాలకు నిదర్శనం. ఈ ప్రయత్నాలు ''ఆత్మనిర్భర్ భారత్'' యొక్క దృక్పథానికి అనుగుణంగా ఉంటాయి మరియు స్వయం సమృద్ధి మరియు ఇంధన భద్రత దిశగా దేశం యొక్క పురోగతికి దోహదం చేస్తాయి.

3న తెలుగుదేశం పార్టీలోకి దాడి వీరభద్రరావు చేరిక

అనకాపల్లి జనవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, ఆయన కుమారులు రత్నాకర్, జై వీర్ తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది. వైసీపీ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరుతుండడంపై దాడి వీరభద్రరావు కుమారులు రత్నాకర్, జై వీర్ కీలక వ్యాఖ్యలు చేశారు. "మా నాన్నగారు దాడివీరభద్రరావుతోపాటు.. మా కుటుంబ సభ్యులంతా వైసీపీకి రాజీనామా చేశాం. ఈనెల 3వ తేదీన అమరావతిలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌ని కలిసి వారి సమక్ష్యంలో టీడీపీలో చేరుతాం. వైసీపీకి రాజీనామా చేసి మా మాతృసంస్థ అయినా తెలుగుదేశం పార్టీలో చేరడం ఆనందంగా ఉంది. వైసీపీ పార్టీకి రాజీనామా చేసిన లేఖను సీఎం జగన్మోహన్‌రెడ్డికి, సజ్జల రామకృష్ణారెడ్డికి సమర్పించాం." అని రత్నాకర్, జై వీర్ పేర్కొన్నారు.కాగా... మంగళవారం తన రాజీనామా లేఖను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి వీరభద్రరావు పంపించారు. తన అనుచరులతో కలిసి పార్టీని వీడుతున్నట్లు ఏకవాక్యంతో రాజీనామా లేఖ రాశారు. సీఎంతో పాటు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ,ఎంపీ విజయసాయిరెడ్డికి రాజీనామా లేఖను పంపించారు. రాజీనామాకు ముందు అనకాపల్లిలో వీరభద్రరావు తన వర్గీయులతో సమావేశమయ్యారు. అనంతరం అధికారికంగా తన రాజీనామా లేఖకు సీఎం జగన్‌ను పంపించారు.

మథురలోని బృందావన్‌లో సంవిద్ గురుకులం బాలికల సైనిక్ స్కూల్ ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 2:రక్షా మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ జనవరి 01, 2024న ఉత్తరప్రదేశ్‌లోని మథురలోని బృందావన్‌లో సంవిద్ గురుకులం బాలికల సైనిక్ స్కూల్‌ను ప్రారంభించారు. దాదాపు మొత్తం బాలికల సైనిక పాఠశాల. 870 మంది విద్యార్థులు, అన్ని రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాలలో ఔఉూలు/ప్రైవేట్/రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలతో భాగస్వామ్య పద్ధతిలో 100 కొత్త సైనిక్ పాఠశాలలను స్థాపించే చొరవతో ప్రారంభించబడింది, వాటిలో 42 ఏర్పాటు చేయబడ్డాయి. ఇప్పటికే ఉన్న 33 సైనిక్ పాఠశాలలకు ఇవి అదనం.

ఈ సందర్భంగా రక్షా మంత్రి మాట్లాడుతూ.. సాయుధ దళాల్లో చేరి మాతృభూమికి సేవ చేయాలనే తపన ఉన్న ఆడబిడ్డలకు సంవిద్ గురుకులం బాలికల సైనిక్ పాఠశాల ఓ వెలుగు జ్యోతి అని అభివర్ణించారు. "ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, ప్రభుత్వం సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన సాయుధ దళాలలో మహిళలకు సరైన స్థానాన్ని కల్పించింది. వారి మగవారిలాగే దేశాన్ని రక్షించే హక్కు వారికి ఉంది. సైనిక్ పాఠశాలల్లో బాలికల ప్రవేశానికి మేము ఆమోదం తెలిపినపుడు మహిళా సాధికారత చరిత్రలో ఇది ఒక సువర్ణ ఘట్టం. నేడు మన మహిళలు యుద్ధ విమానాలను ఎగరేయడమే కాదు, సరిహద్దులను కూడా భద్రపరుస్తున్నారు' అని ఆయన అన్నారు.

శ్రీ రాజ్‌నాథ్ సింగ్, 2019లో సైనిక్ పాఠశాలల్లో ఆడపిల్లల ప్రవేశానికి ఆమోదం తెలిపారని గుర్తుచేసుకోవచ్చు. అకడమిక్ సెషన్ 2021-22 దశలవారీగా. మిజోరంలోని సైనిక్ స్కూల్ చింగ్‌చిప్‌లో రక్షణ మంత్రిత్వ శాఖ ప్రారంభించిన పైలట్ ప్రాజెక్ట్ విజయవంతం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం మరియు వారికి సాయుధ దళాలలో చేరడంతోపాటు మెరుగైన కెరీర్ అవకాశాలను అందించడం 100 కొత్త సైనిక్ పాఠశాలల ఏర్పాటు లక్ష్యం వెనుక ఉన్న లక్ష్యాలు. నేటి యువతను రేపటి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం ద్వారా దేశ నిర్మాణానికి ప్రభుత్వంతో చేతులు కలపడానికి ప్రైవేట్ రంగానికి కూడా ఇది అవకాశం ఇస్తుంది.

బృందావన్‌లోని సంవిద్ గురుకులం బాలికల సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ యోగి ఆదిత్యనాథ్ మరియు రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

పెద్దల నుండి ఆశీర్వాదాలు మా జీవితానికి మార్గదర్శక స్ఫూర్తి: శ్రీ సర్బానంద సోనోవాల్

న్యూఢిల్లీ, జనవరి 2:కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ ఉ జలమార్గాలు మరియు ఆయుష్ శాఖ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ అసోంలోని డిబ్రూఘర్‌లో సంఘం పెద్దలతో నూతన సంవత్సర వేడుకలను గడిపారు.

డిబ్రూఘర్‌లో, శ్రీ సోనోవాల్ ''ప్రత్యర్‌బర్తన్'' వృద్ధాశ్రమాన్ని సందర్శించారు, అక్కడ నివాసితులతో సంభాషించారు మరియు తరువాతి సంవత్సరానికి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈరోజు వృద్ధాశ్రమాన్ని సందర్శించిన సందర్భంగా శ్రీ సోనోవాల్‌తో పాటు డిబ్రూఘర్ ఎమ్మెల్యే ప్రశాంత ఫుకాన్.

తన సందర్శన తరువాత, శ్రీ సోనోవాల్ ఇలా అన్నారు, "ఆశీర్వాదాలు, ఆప్యాయత మరియు సలహాలు ఎల్లప్పుడూ నా జీవితంలో నన్ను నడిపించాయి. వారి సంస్థ యొక్క ఆశీర్వాదాలు మరియు వెచ్చదనం నాకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయి. నేను వారి ఆశీర్వాదం తీసుకున్న తర్వాత, నేను వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, వారికి నా నివాళులర్పించి, వారి ఆరోగ్యంగా మరియు దీర్ఘకాలం జీవించాలని ప్రార్థించాను.

వృద్ధులు లేదా నిరాశ్రయులైన లేదా నిస్సహాయ వ్యక్తులకు నిరంతరం సహాయం చేయడం కోసం 'ప్రత్యబర్తన్' షెల్టర్ హోమ్‌తో అనుబంధించబడిన ప్రతి ఒక్కరూ చేసిన కృషిని శ్రీ సోనోవాల్ ప్రశంసించారు.

కేంద్ర మంత్రి తన స్వగ్రామమైన ములుక్‌గావ్‌ను కూడా సందర్శించారు మరియు అతని తల్లిదండ్రుల సమాధి వద్ద నివాళులర్పించారు.

ఈ సందర్భంగా శ్రీ సోనోవాల్ మాట్లాడుతూ, "నా తల్లిదండ్రులు భౌతికంగా ఇక్కడ లేకపోయినా, నా జీవితంలో వారి నిరంతర విద్య ద్వారా సుసంపన్నమైన విలువ వ్యవస్థ, ఉద్దేశ్యం మరియు జీవిత భావాన్ని నేను కాపాడుకున్నాను.

నేను దేశ నిర్మాణానికి మరియు నా సమాజం యొక్క అభ్యున్నతి మరియు సుసంపన్నత కోసం ఉద్దేశపూర్వకంగా పని చేయడానికి నిబద్ధతతో ఎదురుచూస్తున్నందున నా తల్లిదండ్రుల నుండి ఆశీర్వాదం తీసుకోవడానికి ఈ రోజు వారి ముందు నమస్కరిస్తున్నాను.

పేలిన కారు టైరు.. ముగ్గురిని మింగేసిన మృత్యువు

అమరావతి, జనవరి 2:ఓ కారు టైర్ పేలడంతో వేరే రూట్లో వెళ్లే కారును ఢీకొనడంతో స్పాట్ లోనే ముగ్గురు మృతిచెందగా, మరో ఎనిమిది మంది గాయపడ్డ ఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పు గోదావరి జిల్లాలో చోటుచేసుకుంది. ఇవాళ మధ్యాహ్నం జిల్లాలోని దేవరపల్లి మండల పరిధిలోని బంధపురం వద్ద జాతీయ రహదారిపై జరిగిన ఈ ప్రమాదంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. కారు టైరు పేలి డివైడర్ అవతలి వైపు వెళ్తోన్న మరో కారును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది.

ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు, ఒక చిన్నారి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో 8 మందికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో అదే మార్గంలో వెళ్తోన్న గోపాలపురం ఎమ్మెల్యే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం దేవరపల్లి, గోపాలపురం, కొవ్వూరు ఆస్పత్రులకు తరలించారు.

విశాలాక్షి సాహిత్య మాస పత్రిక

శ్రీమతి ఆళ్ళ వీరరాఘవమ్మ గారి సౌజన్యంతో

కీ॥శే॥ శ్రీ ఆళ్ళ దశరథరామిరెడ్డి స్మారక కథల పోటీ

అంశం

సముద్రం

కీ.శే. ఆళ్ళ దశరథరామిరెడ్డి స్మారకార్థం శ్రీమతి ఆళ్ళ వీరరాఘవమ్మ గారి ఆర్థిక సహకారంతో విశాలాక్షి సాహిత్య పత్రిక నిర్వహిస్తున్న కథలపోటీకి వైవిధ్యమైన కథలను

ఆంధ్రప్రదేశ్‌లోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నుంచి సాగర్ పరిక్రమ పదో దశకు సారథ్యం వహించిన కేంద్ర మంత్రి శ్రీ పర్షోత్తం రూపాలా

న్యూఢిల్లీ, జనవరి 2:నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నుంచి ప్రారంభమైన సాగర్ పరిక్రమ పదో దశకు కేంద్ర మత్స్య, పశు సంవర్ధక ద పాడి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పర్షోత్తం రూపాలా సారథ్యం వహించారు. ఇతర కోస్తా జిల్లాలైన బాపట్ల, కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, యానాం మీదుగా ఈ యాత్ర కొనసాగుతుంది.

సాగర్ పరిక్రమ పదో దశలో కేంద్ర మత్స్య విభాగం, నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు, ఆంధ్రప్రదేశ్ మత్స్య శాఖ, పుదుచ్చేరి ప్రభుత్వం, భారతీయ తీర రక్షణ దళం, మత్స్యకారుల ప్రతినిధులు పాల్గొన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద శ్రీ పర్షోత్తం రూపాలాకు ఘన స్వాగతంతో పరిక్రమ యాత్ర ప్రారంభమైంది. రాజ్యసభ సభ్యుడు శ్రీ బీద మస్తాన్‌రావు, శాసనసభ సభ్యుడు శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, మత్స్యశాఖ కమిషనర్ శ్రీ కె కన్నబాబు, ఎస్‌పీఆర్‌ఎస్ నెల్లూరు సంయుక్త కలెక్టర్ శ్రీ ఆర్ కూర్మనాథ్, ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ లిమిటెడ్‌కు చెందిన శ్రీ కొండూరు అనిల్ బాబు, భారతీయ తీర రక్షణ దళం కమాండెంట్ శ్రీ మణి కుమార్, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో మత్స్యకారులు, ఆక్వా రైతులు, పీఎంఎంఎన్‌వై లబ్ధిదార్లతో శ్రీ పర్షోత్తం రూపాలా సంభాషించారు. పీఎంఎంఎన్‌వై పథకం కింద పడవలు, ఐస్ బాక్స్‌లతో కూడిన ద్విచక్ర వాహనాలు, కిసాన్ క్రెడిట్ కార్డులను లబ్ధిదార్లకు పంపిణీ చేశారు. పీఎంఎంఎన్‌వై కింద కొత్తగా నియమితులైన సాగర్ మిత్రలకు నియామక పత్రాలు అందించారు. మత్స్యకార్లు తమ క్షేత్రస్థాయి పంచుకున్నారు, సమస్యలను ప్రస్తావించారు. కేసీసీ, పీఎంఎంఎన్‌వై పథకాల వల్ల తమకు కలిగిన ప్రయోజనాలను వివరించారు. నీలి విప్లవం పథకం కింద రూ.288.80 కోట్లతో ఆమోదించిన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

మత్స్య విభాగం సంయుక్త కార్యదర్శి శ్రీ నీతు కుమారి ప్రసాద్, సాగర్ పరిక్రమ కార్యక్రమం గురించి వివరించారు. మత్స్యకార్ల ఇంటి వద్దకే వెళ్లి మాట్లాడడం, వారి ఇబ్బందులను వినడం, గ్రామస్థాయిలోని వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం, స్థిరమైన చేపల వేటను ప్రోత్సహించడం, ప్రభుత్వ ఉత్తమ పద్ధతులు ద కార్యక్రమాలు లబ్ధిదార్లకు చేరేలా చూడటం సాగర్ పరిక్రమ లక్ష్యం అని చెప్పారు.

ఈ కార్యక్రమం ప్రకాశం జిల్లా కొత్తపట్నంలో కొనసాగుతుంది. అక్కడ కూడా లబ్ధిదార్లతో కేంద్ర మంత్రి సంభాషిస్తారు, పథకం లబ్ధిని పంపిణీ చేస్తారు. సాగర్ పరిక్రమ గ్రామీణ ప్రాంత ప్రజల జీవన నాణ్యతను వెరుగువరుస్తుంది, మరిన్ని జీవనోపాధి అవకాశాలు సృష్టిస్తుంది. దీనివల్ల, సాగర్ పరిక్రమ ప్రభావం తదుపరి దశల్లో మత్స్యకార్ల జీవనోపాధిపై చాలా ఉంటుంది. దాదాపు 3,000 మంది మత్స్యకార్లు, వివిధ మత్స్యకార వాటాదార్లు, పరిశోధకులు వివిధ ప్రాంతాల నుంచి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

సాగర్ పరిక్రమ కార్యక్రమం మత్స్యకార సమాజం, తీరప్రాంత అభివృద్ధికి తోడ్పడుతుంది. మత్స్యకార్లు, ఇతర వాటాదార్ల సమస్యలను వారి ఇంటి వద్దే పరిష్కరించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన చొరవ ఇది. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎన్‌వై), కిసాన్ క్రెడిట్ కార్డ్ (కేసీసీ) వంటి మత్స్యకార పథకాలు, కార్యక్రమాల ద్వారా మత్స్యకార సమాజం సులభంగా ఆర్థికాభివృద్ధి చెందేలా మార్గం సుగమం చేస్తుంది.

మానవులు సవరించిన ఆహార పంపిణీ ఏనుగుల మధ్య దూకుడు

న్యూఢిల్లీ, జనవరి 2:మానవ కార్యకలాపాలు పర్యావరణ ప్రభావాలను మరియు జంతువుల సామాజిక జీవితాలను ఎలా ప్రభావితం చేస్తాయో హైలైట్ చేసే కొత్త అధ్యయనం ప్రకారం, ఏనుగు మందలు అడవులలో కంటే మానవజన్యపరంగా సృష్టించబడిన గడ్డి భూములలో ఆహారం కోసం ఎక్కువగా పోటీపడతాయి.

ఆసియా ఏనుగులు స్త్రీ-బంధిత సమూహాలను ప్రదర్శిస్తాయి (మగవారు ఎక్కువగా ఒంటరిగా ఉంటారు) అత్యంత కలుపుకొని ఉన్న సామాజిక యూనిట్ వంశం-సామాజిక సమూహం, బృందం, దళం, వంశం లేదా సంఘానికి సమానం. వంశాలలోని స్త్రీలు విచ్ఛిత్తి-ఫ్యూజన్ డైనమిక్స్‌లను చూపుతారు, దీనిలో వంశ-సభ్యులు సాధారణంగా బహుళ సమూహాలలో (లేదా పార్టీలు) పంపిణీ చేయబడతారు, వారి సమూహ పరిమాణాలు మరియు కూర్పులు గంటల వ్యవధిలో మారవచ్చు.

ఆసియా ఏనుగులు తక్కువ అగోనిస్టిక్ పోటీతో సంబంధం కలిగి ఉన్న అనేక లక్షణాలను చూపుతాయి. మొదటిది, వారి ప్రాథమిక ఆహారం తక్కువ-నాణ్యత, చెదరగొట్టబడిన వనరు (గడ్డి మరియు ఏపుగా ఉండే మొక్కల భాగాలు) మరియు అందువల్ల పోటీలకు కారణం కాకపోవచ్చు. వాటి విచ్ఛిత్తి-ఫ్యూజన్ డైనమిక్స్ వాటిని చిన్న సమూహాలుగా విభజించడానికి మరియు పోటీని తగ్గించడానికి అనుమతిస్తాయి. అవి ప్రాదేశికమైనవి కావు మరియు వారి ఇంటి పరిధులు విస్తృతంగా అతివ్యాప్తి చెందవచ్చు, ఈ లక్షణం సమూహాల మధ్య జరిగే ఎన్‌కౌంటర్ల సమయంలో అరుదుగా జరిగే దూకుడుకు సంబంధించినది.

జవహర్‌లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ సైంటిఫిక్ రీసెర్చ్ (ఏజెఅయాఖీ), భారత ప్రభుత్వంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలోని స్వయంప్రతిపత్త సంస్థ, ఏనుగుల వంటి స్త్రీ-బంధిత జంతువులలో సమూహ పరస్పర చర్యల మధ్య ఆహార పంపిణీ ప్రభావాన్ని పరిశోధించారు.

డాక్టర్ హన్సరాజ్ గౌతమ్ మరియు ప్రొఫెసర్ ఎ. జె. అ. విద్య 2009లో ఏనుగులను గుర్తించడానికి మరియు అధ్యయనం చేయడానికి ఏర్పాటు చేసిన దీర్ఘకాలిక కబినీ ఎలిఫెంట్ ప్రాజెక్ట్ నుండి ఏనుగు ప్రవర్తన యొక్క డేటాను ట్రాక్ చేసారు మరియు వంశంలోని శత్రు పరస్పర చర్యలను (వేదన) మరియు వంశాల మధ్య సంఘర్షణలను అన్వేషించారు. , ఏనుగులలో దాని రేటు మరియు పంపిణీ గడ్డి సమృద్ధి, గడ్డి వ్యాప్తి మరియు ఏనుగుల సమూహం పరిమాణంలో వైవిధ్యంపై ఆధారపడి ఉంటుంది.

వారు కబిని గ్రాస్‌ల్యాండ్ మరియు దాని పొరుగు అడవి నుండి ఏనుగుల ప్రవర్తన యొక్క డేటాను అంచనా వేశారు మరియు అడవులతో పోలిస్తే ఆహారం సమృద్ధిగా ఉన్న గడ్డి భూములలో ఏనుగుల మందల మధ్య పోటీ ఎక్కువగా ఉందని కనుగొన్నారు.

వారి అధ్యయనం యొక్క ఫలితాలు సామాజిక-పర్యావరణ సమూనా యొక్క అంచనాలకు పాక్షికంగా మద్దతునిస్తాయి, స్త్రీ సామాజిక సంబంధాల పర్యావరణ సమూనా (ఇఓఈఖీ) ఇది ఆహార పంపిణీ ప్రధానంగా సమూహాల మధ్య మరియు మధ్య పోటీని (మరియు భౌతిక సంఘర్షణ) నిర్ణయిస్తుందని పేర్కొంది. సమూహాలు లేదా వ్యక్తుల ద్వారా గుత్తాధిపత్యం చేయగల సమృద్ధిగా మరియు సమృద్ధిగా ఉన్న ఆహార వనరులపై పెరిగిన సంఘర్షణ అంచనా వేయబడుతుంది.

రాయల్ సొసైటీ ఓపెన్ సైన్స్ జర్నల్‌లో ప్రచురించబడిన అధ్యయనం, వనరుల లభ్యతను పెంచడం ఉద్దేశించిన దానికంటే వ్యతిరేక ప్రభావాలను చూపుతుందని చూపిస్తుంది, సహజ ఆవాసాలలో వేగవంతమైన మానవజన్య మార్పుల సందర్భంలో, అడవి జనాభా యొక్క సామాజిక వ్యవస్థలలో మానవ జోక్యం వంటి వాటికి చాలా ఔచిత్యం ఉంది. .

కొత్త సంవత్సరం వేళ జపాన్‌ను వెంటాడాయి వరుస ప్రమాదాలు

-రన్‌వేపై దిగుతుండగా మంటల్లో విమానం బుగ్గి..

న్యూ డిల్లి జనవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కొత్త సంవత్సరం వేళ జపాన్‌ను వరుస ప్రమాదాలు వెంటాడాయి. జపాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన జేఏల్ 516 విమానం మంగళవారం టోక్యో ఎయిర్‌పోర్టులో అగ్ని ప్రమాదానికి గురైంది. హనేడా విమానాశ్రయం రన్‌వేపై దిగుతుండగా అక్కడే ఉన్న కోస్టు గార్డు ఎయిర్‌క్రాఫ్ట్ ను ఢీకొట్టడంతో విమానంలో మంటలు చెలరేగినట్లు సమాచారం. కొద్ది ప్రమాదం తర్వాత అక్కడ భారీగా మంటలు ఎగసిపడ్డాయి. మంటల్లో విమానం పూర్తిగా కాలిపోయింది. వెంటనే రంగంలోకి దిగిన ఎయిర్‌పోర్ట్ అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు. 70కిపైగా ఫైర్ ఇంజన్లు మంటలను అదుపుచేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. మరోవైపు ప్రమాదం జరిగిన సమయంలో జేఏల్ 516 విమానంలో సిబ్బంది, ప్రయాణికులు కలిపి 400 మంది ఉన్నారని ఎన్‌హెచ్‌కే పేర్కొన్నట్లు జపాన్ టైమ్స్ వెల్లడించింది. అదృష్టవశాత్తూ వారంతా సురక్షితంగా బయటపడినట్లు తెలిపింది. అయితే, ఈ ఘటనలో ఎంతమంది గాయపడ్డారో అన్న విషయంలో మాత్రం క్లారిటీ రాలేదు. ప్రస్తుతం ఎయిర్‌పోర్ట్‌లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. విమానంలో కూర్చుకున్న ప్రయాణికులు కొందరు కిటికీల నుంచి ఆ ఘటనకు చెందిన వీడియో తీశారు. మంటల వల్ల విమానంలో పొగ కమ్ముకున్నది. ఆ సమయంలోనూ కొందరు ప్రయాణికులు తమ సెల్‌ఫోన్లతో వీడియో తీశారు. ఆ దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా సోమవారమే భారీ భూకంపం ఆ దేశాన్ని కుదిపేసింది. 7.6 తీవ్రతతో వచ్చిన భూకంపం వల్ల పెను నష్టం జరిగింది. సుమారు 155 సార్లు భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై 4 కంటే ఎక్కువ తీవ్రతతోనే భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. భూకంపం ధాటికి అనేక ప్రదేశాల్లో రోడ్లు, మెట్రో స్టేషన్లు ధ్వంసం అయ్యాయి. మృతుల సంఖ్య 48కి దాటింది. ఈ ఘటన నుంచి కోలుకోకముందే భారీ విమాన ప్రమాదం చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

జార్ఖండ్ సీఎంగా హేమంత్ సోరెన్ భార్య..?

జార్ఖండ్ జనవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది నవంబర్ లేదా డిసెంబంలో జరిగే అవకాశాలు ఉన్నాయి. అయితే అసెంబ్లీ ఎన్నికలకు 11 నెలల ముందే ఆ రాష్ట్ర రాజకీయాల్లో గందరగోళం నెలకొంది. ఎందుకంటే జేఎంఎం (జార్ఖండ్ ముక్తి మోర్చా) పార్టీ ఎమ్మెల్యే సర్ఫరాజ్ అహ్మద్ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గాండే నియోజకవర్గ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. దీంతో అక్కడ ఉప ఎన్నిక జరగడం అనివార్యంగా మారింది. గతంలో కాంగ్రెస్ నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన 2019లో జేఎంఎంలో చేరారు. 2019లో గాండే నియోజకవర్గం నుంచి జేఎంఎం ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ప్రస్తుతం ఆయన రాజీనామా చేయడంతో ఉపఎన్నికల్లో ఆ సీటును గెలుచుకోవాలని జేఎంఎం అధినేత హేమంత్ సోరెన్ ప్రయత్నిస్తున్నారు. అయితే ఇప్పటికే హేమంత్ సోరెన్ కుటుంబ సభ్యుల్లో పలువురు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. ఆయన సోదరుడు బసంత్ సోరెన్ దుమ్కా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి, ఆయన కోడలు సీతా సోరెన్ జామా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ మనీ లాండరింగ్ కేసుకు సంబంధించి సీఎం హేమంత్ సోరెన్‌పై ఈడీ విచారణ కొనసాగుతుండటంతో ఆయన ఎప్పుడైనా అరెస్ట్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు డిసెంబర్ 30న సోరెన్‌కు ఈడీ సమన్లు కూడా జారీ చేసింది. దీంతో ఆయన తన సీఎం పదవికి రాజీనామా చేసి.. తన భార్య కల్పన సోరెన్‌ను సీఎంగా నియమించవచ్చని బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబె అభిప్రాయపడ్డారు. కానీ కల్పన సోరెన్ సీఎం కావాలంటే ఆమె అసెంబ్లీ నుంచి శాసన సభ లేదా శాసన మండలి నుంచి ప్రాతినిధ్యం వహించడం తప్పనిసరి. ఒకవేళ కల్పన సోరెన్‌ను సీఎంగా నియమిస్తే అసెంబ్లీకి ఎన్నికయ్యేందుకు ఆరు నెలల సమయం ఉంటుంది. ప్రస్తుతం గాండే నియోజకవర్గం ఖాళీ కావడంతో త్వరలో ఉప ఎన్నిక జరగనుంది. దీంతో గాండే నుంచి కల్పన సోరెన్ పోటీ చేయవచ్చు. అసెంబ్లీ ఎన్నికలు జరగడానికి ఇంకా 11 నెలల సమయం ఉండటంతో కల్పన సోరెన్ సీఎంగా కొనసాగాలంటే చట్టబద్ధంగా శాసన సభ నుంచి ఎన్నిక కావాల్సిన పరిస్థితుల్లో ఉపఎన్నికలో పోటీ చేసి విజయం సాధించడమే ఆమె ముందు ఉన్న సవాల్‌గా కనిపిస్తోంది. గతంలో యూపీ సీఎంగా ఎన్నికైన అఖిలేష్ యాదవ్, యోగి ఆదిత్యనాథ్ కూడా ఆ తర్వాత శాసన సభ లేదా శాసన మండలి నుంచి ఎన్నికయ్యారు. కాగా గాండే ఉపఎన్నిక నేపథ్యంలో హేమంత్ సోరెన్ వర్గం ఆందోళనలో ఉంది. దీంతో ఈ వారంలో జేఎంఎం శాసనసభాపక్ష సమావేశం నిర్వహించే అవకాశం ఉంది. ఆ తర్వాత సీఎం పదవికి సోరెన్ రాజీనామా చేసి ఆ లేఖను గవర్నర్‌కు సమర్పిస్తారని.. న్యాయసలహా తర్వాతే ఏదైనా నిర్ణయం తీసుకుంటారని బీజేపీ ఎంపీ దూబె మీడియాకు వివరించారు.

గౌడసంఘం అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే వివేక్

ఆదిలాబాద్, జనవరి 2:గౌడ కులస్తుల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించి తనవంతు కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం గౌడ సంఘం అధ్వర్యంలో గోదావరి తీరాన కొలువుదీరిన రేణుక ఎల్లమ్మకు మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివేక్ వెంకట స్వామి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నామినేషన్ దాఖలు అనంతరం దర్శించుకున్న మొట్టమొదటి ఆలయం రేణుక ఎల్లమ్మ తల్లి అని, ఆమె ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో ప్రజలు గెలిపించారని గుర్తు చేశారు. ఎన్నికల వాగ్దానంలో భాగంగా గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణంతో పాటు గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు కుర్మ అశోక్ గౌడ్, నాయకులు జక్కుల సత్య నారాయణ, కుర్మ సత్యనారాయణ, లక్ష్మి రాజా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి దరఖాస్తును స్వీకరించాలి..కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

కరీంనగర్, జనవరి 2:ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మున్సిపాలిటీలోని 19వ వార్డు అంబేద్కర్ నగర్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడి.. ప్రభుత్వ గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విడుదల చేసే నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం అర్హులందరినీ ఎంపిక చేసి గ్యారెంటీ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తామన్నారు. ప్రభుత్వ గ్యారంటీలతో పాటు ఇతర సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ఇతర దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని, జిల్లా యంత్రాంగం పరిధిలో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం వార్డు సభ మొదలైనప్పటి నుండి జనవరి 6 వరకు ఉంటుందని, వార్డు సభల్లో తమ దరఖాస్తులను అందజేయని వారు జనవరి 6 వరకు అందజేయాలని తెలిపారు. ప్రజాపాలన కేంద్రాలకు వచ్చి సమర్పించే ప్రతి దరఖాస్తును తీసుకోవాలని, దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదన్నారు. కేంద్రానికి వచ్చిన మహిళలతో దరఖాస్తుల పంపిణీ, నమోదు, వారి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు.

పెద్దపల్లిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించి కార్పొరేట్‌కు ధీటుగా విద్యను అందిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి తమ పిల్లలని పంపాలని కలెక్టర్ మహిళలను కోరారు. మన పిల్లల అభివృద్ధి కోసం మనం బాధ్యత తీసుకోవాలని, వారి చదువుపై శ్రద్ధ వహించాలని, ప్రతిరోజూ కొంత సమయం పిల్లలు చదువుకునేలా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు దరఖాస్తులు సమర్పించిన తరువాత వారికి ఏ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారో తెలియజేస్తూ అందిస్తున్న రశీదును కలెక్టర్ పరిశీలించి, సదరు రశీదును జాగ్రత్తగా భద్రపర్చుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, మునిసిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, రెవెన్యూ, మునిసిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ AIIMS జమ్మూలో పని వేగాన్ని సమీక్షించారు

న్యూఢిల్లీ, జనవరి 2: కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ రాష్ట్ర మంత్రి (ఎ/అ) మరియు ప్రధాన మంత్రి కార్యాలయం; సిబ్బంది, పబ్లిక్ గ్రీవెన్స్ మరియు పెన్షనర్లు; డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ డాక్టర్ జితేంద్ర సింగ్, ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ అయిన ఎంఎఐఓ జమ్మూని అక్కడికక్కడే సందర్శించినప్పుడు, AIIM అడ్మినిస్ట్రేషన్ మరియు CPWD కి AIIMS ప్రాజెక్ట్‌ను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు, తద్వారా లాంఛనప్రాయ ప్రారంభోత్సవం జరిగింది. వీలైనంత త్వరగా చేపట్టవచ్చు.

కేంద్ర పాలిత ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలనే ఆశయంతో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్‌కు రెండు ఎయిమ్స్‌ను మంజూరు చేసిందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. మెడికల్ ఇన్‌స్టిట్యూట్‌ను త్వరగా పూర్తి చేయడంతో ప్రభుత్వం జమ్మూ డివిజన్‌లోని ప్రజలకు ప్రత్యేకంగా మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు ప్రీమియం ఆరోగ్య సౌకర్యాన్ని అంకితం చేయగలదని మంత్రి ఉద్ఘాటించారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాశ్మీర్‌తో పాటు దేశంలోని మిగిలిన ప్రాంతాల మధ్య రైలు మార్గం, ఎయిమ్స్, పర్యుల్ రెవల్యూషన్, జమ్మూ కాశ్మీర్‌కు రికార్డు స్థాయిలో పర్యాటకుల సందర్శన, మాతా వైష్ణో దేవి పుణ్యక్షేత్రంలో యాత్రికుల సందర్శన వంటి వివిధ ప్రాజెక్టులను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. J&K ని మార్చేందుకు ప్రభుత్వం చేపట్టిన పాత్ బ్రేకింగ్ కార్యక్రమాలు.

అంతకుముందు, డాక్టర్ జితేంద్ర సింగ్ ఆయుష్ బ్లాక్ కన్వెన్షన్ సెంటర్, OPD బ్లాక్, హాస్పిటల్ బ్లాక్ మరియు ఎమర్జెన్సీ బ్లాక్‌లను సందర్శించి నిర్మాణం మరియు ఇతర పనులను అక్కడికక్కడే తనిఖీ చేశారు. అతను చాలా ఆసక్తిని కనబరిచాడు మరియు అవసరమైన మార్పులను చేయడానికి సంబంధిత వ్యక్తులకు మార్గనిర్దేశం చేశాడు, తద్వారా ఇన్స్టిట్యూట్ అత్యధిక జనాభాకు ఉత్తమమైన ఆరోగ్య సౌకర్యాలను అందించడానికి ఉపయోగపడుతుంది.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ఎంఎఐఓ జమ్మూ ఒక అత్యాధునిక ప్రాజెక్ట్ అని, ఇది దేశంలోని మిగిలిన ప్రాజెక్టులతో పోలిస్తే ఇది ప్రత్యేకమైనదని అన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు మరియు ఇతర రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌లు అన్ని ఆధునిక సౌకర్యాలు మరియు గాడ్జెట్‌లతో పూర్తి కావడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రజెంటేషన్‌లో, ఎయిమ్స్ జమ్మూ హాస్పిటల్ కాంప్లెక్స్ కోసం మొత్తం వైశాల్యం 226.84 ఎకరాలు, అందులో 96 ఎకరాలు హాస్పిటల్, మెడికల్ కాలేజీ, కన్వెన్షన్ సెంటర్, ఆయుష్ బ్లాక్ మరియు నైట్ షెల్టర్‌లతో కూడిన ఉత్తర పార్శిల్‌ను కలిగి ఉన్నాయని ప్రాజెక్ట్ కోసం చీఫ్ ఇంజనీర్ అఖచిఆ ముఖేష్ మీనా తెలియజేశారు. . 130.84 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న సౌత్ పార్శిల్‌లో స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్, స్పోర్ట్స్ సెంటర్, రెసిడెన్షియల్ హాస్టల్స్ మరియు గెస్ట్ హౌస్ వంటి సముదాయాలు ఉన్నాయి.

1661 కోట్ల రూపాయలతో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టేందుకు 1404 కోట్లు, నిర్మాణ పూర్వ కార్యకలాపాలకు 48.72 కోట్లు, వైద్యేతర ఫర్నీచర్‌కు 22 కోట్లు, వైద్య పరికరాలు, ఫర్నీచర్‌కు 185.32 కోట్లు ఖర్చు చేయాల్సి ఉందని మంత్రికి వివరించారు. జనవరి 2024లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చీఫ్ ఇంజనీర్

తెలియజేసారు. రూ.203 కోట్ల అదనపు అంచనా నిధుల కోసం ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడానికి ఆరోగ్య ద కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ నుండి అవసరమైన సహాయం గురించి కూడా ఆయన వివరించారు.

సివిల్ వర్క్స్ కింద, అఖచిఆ క్యాంపస్ లోపల పోలీస్ స్టేషన్ మరియు ఫైర్ స్టేషన్‌ను నిర్మించింది మరియు అత్యవసర మరియు ఇతర ప్రయోజనాల కోసం హెలిప్యాడ్ సౌకర్యాన్ని కూడా కలిగి ఉంది. ఆయుష్ భవనం, జంతు సౌకర్యాలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ భవనం, విద్యుత్ సబ్‌స్టేషన్, నైట్ షెల్టర్, ఫైర్ స్టేషన్, ఆడిటోరియం, అకడమిక్ బిల్డింగ్ ఇప్పటికే పూర్తి కాగా, హాస్పిటల్ టవర్, దయాగ్నస్టిక్ బ్లాక్, మరికొన్ని టవర్లు పూర్తి కానున్నాయని సమావేశంలో వివరించారు. ఈ నెలాఖరు.

AIIMSజమ్మూ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ శక్తి గుప్తా తన ప్రదర్శన సందర్భంగా, ఎంఎఐఓ జమ్మూకి సంబంధించిన మానవశక్తికి సంబంధించినంతవరకు, ఇన్స్టిట్యూట్ ఇప్పటికే దానిపై పని చేయడం ప్రారంభించిందని మరియు చాలా మంది అధ్యాపకులు మరియు పరిపాలనా సిబ్బందిని ఇప్పటికే నియమించుకున్నారని తెలియజేశారు. ఎంఎఐఓ జమ్మూ కోసం 449 పోస్టుల సృష్టికి సంబంధించిన అదనపు ప్రతిపాదనను ఓనీఉఈఅఈకి ఇప్పటికే పంపినట్లు ఆయన చెప్పారు. కాంట్రాక్టు ప్రాతిపదికన నాన్ ఫ్యాకల్టీ పోస్టుల సృష్టికి సంబం

ప్రజల ఆరోగ్య బాధ్యత ప్రభుత్వానిది...!

-ఇది ప్రజల ప్రభుత్వం ప్రజలకు మాటిచ్చి నిలబెట్టుకునే ప్రభుత్వం.
-రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి,జనవరి 2 (నేటి నిజం ప్రతినిధి) ఇది ప్రజల ప్రభుత్వమని,ప్రజా సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని

రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.

మంగళవారం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండలం హనుమంత్ రావు పేట్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమాన్ని ,అభివృద్ధిని అందించే బాధ్యత ప్రభుత్వానిదని, ప్రభుత్వమే ప్రజల ముందుకు వచ్చి, ప్రజలతో మమేకమై ప్రజలకు సంబంధించిన ఇబ్బందులు, సాధక బాదకాలు తెలుసుకుని ఇబ్బందులను తొలగించడం కోసం ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు.

మీ అవసరాలకు సంబంధించిన వివరాలు దరఖాస్తులో నింపి కౌంటర్లలో అధికారులకు ఇచ్చి, రసీదు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.

గతంలో ఒకప్పుడు రెవిన్యూ సదస్సులు ఇతర కార్యక్రమాల ద్వారా ప్రజల ముందుకు ప్రభుత్వం వచ్చేదని, ఆనాడు ఇందిరమ్మ పేరిట ఇండ్లు, ఇండ్ల స్థలాలు అందజేశామని గుర్తు చేశారు. ఇప్పుడూ అదే విధంగా సంక్షేమం ప్రజలకు అందిస్తామని మంత్రి అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే మహాలక్ష్మి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని,పేదవారికి ఆరోగ్య భద్రత ఇవ్వడానికి ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద అందిస్తున్న వైద్య సేవలను ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచి వైద్య సేవలను అందిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు.

అర్హులకు ఆరు గ్యారెంటీల అమలు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నా మన్నారు. రాబోయే రోజుల్లో ఒక్కొక్క గ్యారెంటీని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు.

దరఖాస్తులను ఈ నెల 6 వ తేదీ వరకు స్వీకరించడం జరుగుతుందని, అర్హులైన వారందరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగంచేసుకోవాలని కోరారు. ఒకవేళ ఈరోజు దరఖాస్తు ఇవ్వలేని వారు మిగిలిన రోజులలో ఆయా గ్రామ/ వార్డు అధికారులకు అందజేయవచ్చని తెలిపారు. ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హులకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

నారాయణఖేడ్ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తామని, ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజలకు మాటిచ్చి నిలబెట్టుకునే ప్రభుత్వమని మంత్రి పేర్కొన్నారు.

అనంతరంమంత్రి మహిళల నుండి ధరఖాస్తులను స్వీకరించి రసీదు అందజేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఆరు గ్యారంటీలపై, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పై మహిళలతో మంత్రి మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించి ప్రజలందరిలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. అర్హులందరికీ ఆయా పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.

సభ ప్రారంభమైన వెంటనే అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. మంత్రి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాజీ ఎంపీ సురేష్ షట్కార్, డిపిఓ, డిఎఫ్ఓ, డి.ఎస్.పి,ఆయా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారి , తహసిల్దార్, ఎంపీడీవో, గ్రామ సర్పంచ్, ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీ, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన విరమించిన ట్రక్ డ్రైవర్లు..

హైదరాబాద్, జనవరి 2:ఆయిల్ ట్యాంకర్ల యజమానులు ఆందోళనను విరమించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాలలో 'హిట్ అండ్ రన్' కేసులకు శిక్ష పెంపుపై నిరసిస్తూ తెలంగాణలో పెట్రోల్, ఆయిల్ ట్యాంకర్ల యజమానులు నిరసన నిరసన వ్యక్తం చేశారు. తాజాగా ఆ ఆందోళనను విరమించారు. ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్లు ఆందోళనతో పెట్రోల్, డీజిల్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ఇంధన కొరత ఏర్పడుతుందేమోని ఆందోళనకు గురైన వాహనదారులు పెట్రోల్ బంకుల ముందు క్యూ కట్టారు. అయితే, ట్రక్కు డ్రైవర్ల ధర్నా విరమించడంతో జనం ఊపిరి పీల్చుకున్నారు.

హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించి కఠిన నిబంధనలు చేర్చడంతో వివిధ ప్రాంతాల్లో ట్రక్కు డ్రైవర్లు రాస్తారోకోలు, ర్యాలీలు, నిరసనలకు దిగారు. మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, జమ్మూ కశ్మీర్, పంజాబ్ వంటి రాష్ట్రాల్లో పెట్రోల్ బంకుల ముందు భారీగా వాహనాలు క్యూ కట్టాయి. వీటికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

కేంద్ర ప్రభుత్వం ఇటీవల అమోదించిన భారత న్యాయ సంహిత చట్టం ప్రకారం.. హిట్ అండ్ రన్ కేసుల్లో దోషిగా నిర్ధారణ అయితే పదేళ్ల జైలు శిక్ష, రూ.7 లక్షల వరకు జరిమానా విధిస్తారు. ఈ కొత్త నిబంధనలో రోడ్డు ప్రమాదాలకు కారణమైన వాహన డ్రైవర్లు ఘటన జరిగిన తర్వాత పోలీసులకు సమాచారం ఇవ్వకుండా పారిపోతే గరిష్ఠంగా ఈ శిక్ష విధించాలని పేర్కొన్నారు. ఈ నిబంధనను ట్రక్కులు, లారీలు, ప్రైవేటు బస్సు డ్రైవర్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీని వల్ల కొత్త వారు ఈ డ్రైవింగ్ వృత్తిని చేపట్టేందుకు ముందుకు రారని డ్రైవర్ల సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

ఈనెల 6 వరకు ప్రజాపాలన.. పొంగులేటి

ఖమ్మం, జనవరి 2:(నేటినిజం ప్రతినిధి): ఈనెల 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్రజాపాలన కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రమాణం చేసిన వెంటనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ లు అమలు చేసేందుకు పూనుకు న్నామని చెప్పారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల పూర్తికి చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే రెండు హామీలు ప్రజల్లోకి వెళ్లాయన్నారు. ప్రజల ఆరోగ్య సంబంధమైన ఆసుపత్రి ఖర్చులను రూ.10లక్షలకు పెంచామని తెలిపారు. ప్రజలు ఎక్కడా ఇబ్బంది పడకూడదని గ్రామాల్లోకి పాలనను తెచ్చామని పొంగులేటి అన్నారు.

గత ఐదేళ్లుగా స్వరాష్ట్రంలో ప్రజల కలలు కల్లలయ్యాయని, 6 71 లక్షల కోట్ల రూపాయల అప్పును తెలంగాణ నెత్తిన పెట్టారని శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. అప్పులు తప్పుకాకపోయినా సరియైన రీతిలో ఆ నిదులను సద్వినియోగం చేయలేదని అన్నారు. కేవలం రాచ రీవి అనుభవించేందుకే తెలంగాణను వాడుకున్నారని పొంగులేటి కేసీఆర్ పాలనపై విమర్శలు గుప్పించారు. విలాసాలు, భోగాలు అనుభవించి ప్రజల సమస్యలను పక్కన పెట్టారని, కాంగ్రెస్ హయాంలో ప్రజల కష్ట, సుఖాలలో పాలుపంచుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం తెలంగాణకు సమకూర్చిన ఆస్తులు ప్రగతి భవన్, కూల్చికట్టిన సెక్రటేరియట్లు మాత్రమేనని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రజల కోసం చిత్తశుద్ధితో పనిచేసేందుకు ముఖ్యమంత్రి, మంత్రులం కృషి చేస్తున్నామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. కిందిస్థాయిలో ఉన్నటువంటి పేదలకు ప్రభుత్వ పథకాలు అందాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం తాపత్రయం అన్నారు. ప్రజాపాలనలో ప్రజలు ఇచ్చే ప్రతి అప్లికేషన్ కంప్యూటరైజ్ చేస్తామని అన్నారు. తెలంగాణ ప్రజలు కోరిన కోర్కెలన్నింటినీ పూర్తి చేస్తామని అన్నారు.

ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు.. పొంగులేటి?

అక్రమాలకు పాల్పడితే ఎంతటివారినైనా వదిలే ప్రసక్తి లేదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మద్దులపల్లి మార్కెట్ నిర్మాణం పై క్షేత్ర స్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్, అధికారులు పాల్గొన్నారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ? మద్దులపల్లి మార్కెట్ గత ప్రభుత్వంలో మొదలెట్టారన్నారు.

గతంలో ఇక్కడ ఉన్న మట్టి కొండలను కరగతీసి సొమ్ము చేసుకున్నారని ప్రజలు చెప్తున్నారన్నారు. తప్పకుండా మార్కెట్ లో జరిగిన అవకతవకలపై విచారణ చేస్తున్నామన్నారు. బాధ్యులైన ఎవరినీ వదిలిపెట్టేది లేదన్నారు.

ప్రజల రూపాయి ఎక్కడా దుర్వినియోగం కానివ్వమన్నారు. భూముల భోజ్యంపై అనేక దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటన్నింటినీ విచారిస్తున్నామన్నారు. ఇటీవలే ఓ కార్పొరేటర్ అడ్డగోలు వ్యవహారం చేశాడన్నారు. దానిపై కలెక్టర్ విచారణ చేసి స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎంతటివారినైనా వదిలే ప్రసక్తి లేదని, ప్రత్యేక విభాగం పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

పార్టీలు, రాజకీయాలకు అతీతంగా 6 గ్యారంటీల అమలు

-రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.

సంగారెడ్డి, జనవరి 2: (నేటినిజం ప్రతినిధి):పార్టీలు, రాజకీయాలకతీతంగాప్రభుత్వం అర్హులందరికీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు.

నారాయణఖేడ్ పురపాలక సంఘం ఎనిమిదవ వార్డులో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి మంత్రి హాజరై మాట్లాడుతూ, పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, ప్రజల ముంగిటికే ప్రభుత్వం వచ్చి,ప్రజల అవసరాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తుందని అన్నారు. రాబోయే రోజులలో ఆ పనులు చేయాలని ప్రభుత్వ ఉద్దేశమన్నారు.

ఆరు గ్యారెంటీలలో పేదలకు సంబంధించిన ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మిగిలిన నాలుగు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

జుక్కల్ శాసనసభ్యులు లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని, రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రజల పక్షాన, ప్రజల కోసం పనిచేస్తుందని అన్నారు. చెప్పిన మాట తప్పకుండా నిలబెట్టుకుంటామని, ప్రతిపక్షాలు ఆశ్చర్యపోయేలా చేసి చూపిస్తామని పేర్కొన్నారు.

నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, పేదలకు న్యాయం జరిగేలా పనిచేస్తుందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. నారాయణఖేడ్ లో త్రాగునీటి సమస్య ఉందని, అదేవిధంగా 8వ వార్డులో స్మశాన వాటిక ఇబ్బంది ఉందని, ఇంటి పన్ను ఎక్కువగా ఉందని, టాక్స్ తగ్గించే విధంగా,ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రిని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాజీ ఎంపీ సురేష్ షట్కార్, ఇతర ప్రజాప్రతినిధులు, ఆయా అధికారులు, మున్సిపల్ చైర్పర్సన్, మున్సిపల్ కమిషనర్, రెవిన్యూ డివిజనల్ అధికారి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, వార్డు కౌన్సిలర్లు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

నందికొట్కూరు సబ్ జైల్‌కు బొజ్జ దశరథ రామిరెడ్డి

అమరావతి, జనవరి 2: రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డిని నందికొట్కూరు సబ్ జైలుకు మంగళవారం సాయంత్రం రిమాండ్ కు వచ్చారు. ఆత్మకూరు కోర్టులో హాజరు పరచగా.. ఆత్మకూరు జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బొజ్జా దశరథరామిరెడ్డికి పది రోజులు పాటు జుడిషియల్ రిమాండ్ కు ఆదేశించారని ఆయనను 10 రోజుల పాటు నందికొట్కూరు సబ్ జైలులో రిమాండ్ లో ఉంటారన్నారు.

ఈ సందర్భంగా ఆయనను పరామర్శించేందుకు రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు నంద్యాల నుండి భారీగా తరలివచ్చారు. నందికొట్కూరు పట్టణానికి చెందిన అల్వాల బాలయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయురాలు, మహిళ సంఘం నాయకురాలు శోభారాణి, వారితో పాటు పలువురు ఆయనను పరామర్శించేందుకు భారీగా తరలివచ్చారు.

మంత్రి పొంగులేటికి ఘన సన్మానం

- పొంగులేటి వీరాభిమాని, చిత్ర కళాకారుడు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్

ఖమ్మం, జనవరి 2:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కాంగ్రెస్ నాయకులు పొంగులేటి వీరాభిమాని, చిత్ర కళాకారుడు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ తన చేతుల మీదుగా తయారు చేసిన పొంగులేటి చిత్రకళాఖండమును పొంగులేటికి బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... యాదవులు, మాట ఇస్తే మాట మీద నిలబడతారని, గత ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలు పెట్టినప్పటికీ ఇటీవల జరిగిన ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా యాదవ, కురుమలు మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీకి మద్దతును ఇచ్చి గెలిపించారని, వారిని తప్పక కాంగ్రెస్ పార్టీ గుర్తుపెట్టుకుంటుందని, వారి ఆశయాలు కోరికలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుందని హామీ ఇచ్చారు. బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...ప్రత్యేకంగా బీసీ వర్గాలను ప్రోత్సహించి, ఆదరించే మహా వ్యక్తి పొంగులేటి అని ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల పొంగులేటి మార్క్ కనబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండి శ్రీనివాస్ యాదవ్, తోట ప్రసాద్, సిద్దు యాదవ్, దుబ్బాకుల శ్రీనివాస్, దుబ్బాకుల వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులున్నారు.

ప్రభుత్వం రాలేదని నిరాశ పడవద్దు.. బీఆర్ఎస్ పార్టీకి ఇది ఒక స్పీడ్ బ్రేకర్ మాత్రమే..

-మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు

సిద్దిపేట జనవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : బీజేపీ,కాంగ్రెస్ పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు దుబ్బాకలో బీఆర్ఎస్ కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సభలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, హరీష్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్‌రావు మాట్లాడుతూ... ప్రభుత్వం రాలేదని నిరాశ పడవద్దని .. బీఆర్ఎస్ పార్టీకి ఇది ఒక స్పీడ్ బ్రేకర్ లాంటిదేనని చెప్పారు. తెలంగాణకు బీఆర్ఎస్ శ్రీరామ రక్షలాంటిదన్నారు. మనం ఎన్నో విజయాలు, అపజయాలు చూశాం.. మనకు పూల బాట తెలుసు, ముళ్ల బాట తెలుసునని అన్నారు. బీఆర్ఎస్ లేకుంటే తెలంగాణనే లేదన్నారు. కాంగ్రెస్ నేతలు అధికారంలోకి రావడానికి ఒకటి కాదు.. రెండు కాదు.. 412 హామీలు ఇచ్చారని మండిపడ్డారు. కరెంట్ బిల్లు కట్టవద్దని తాము అధికారంలోకి రాగానే 200 యూనిట్లు ఫ్రీ అని కాంగ్రెస్ నేతలు చెప్పారన్నారు. ఇప్పుడు మాత్రం ముక్కుపిండి మరీ కరెంట్ బిల్లులు వసూలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తాము రాగానే రైతు బంధు 15000 రూపాయలు ఇస్తామన్నారు.. ఇచ్చారా అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు రైతుల మీద ఉన్న ప్రేమ కాంగ్రెస్‌కి ఉందా అని నిలదీశారు. 4 వేల ఫించన్ ఇస్తామన్నారు.. ఇచ్చారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 9వ తేదీన 2 లక్షలు రుణమాఫీ అని చెప్పి ఇప్పుడు రేవంత్‌రెడ్డి మాట తప్పారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీలపై ప్రశ్నిస్తుంటే తనకు తొందరెక్కువ అని అంటున్నారు.. కాంగ్రెస్ నేతలు ఏం చెప్పారో అదే తాను గుర్తుచేస్తున్నానని ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు.

జాతీయ సికిల్ సెల్ అనీమియా నిర్మూలన కార్యక్రమంలో కీలక మైలురాయి

న్యూఢిల్లీ, జనవరి 2:జాతీయ సికిల్ సెల్ అనీమియా నిర్మూలన కార్యక్రమంలో, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఒక కీలక మైలురాయిని అధిగమించింది. ఈ కార్యక్రమం కింద ఒక కోటి మందికి పైగా సికిల్ సెల్ వ్యాధి పరీక్షలు నిర్వహించింది.

3 సంవత్సరాల్లో 7 కోట్ల జనాభాను పరీక్షించడం ఈ కార్యక్రమం లక్ష్యం. సికిల్ సెల్ వ్యాధి అనేది జన్యుపరంగా వచ్చే రక్త సంబంధిత వ్యాధి. ఇది రోగిని జీవితాంతం బాధ పెడుతుంది. భారతదేశంలోని గిరిజన జనాభాలో ఈ వ్యాధి సర్వసాధారణం, గిరిజనేతరులకు కూడా వస్తుంది.

జాతీయ సికిల్ సెల్ అనీమియా నిర్మూలన కార్యక్రమాన్ని గౌరవనీయ ప్రధాన మంత్రి 2023 జులై 1న మధ్యప్రదేశ్‌లోని షాహ్‌దోల్‌లో ప్రారంభించారు. దేశంలోని అన్ని గిరిజన, వ్యాధి ప్రబలంగా ఉన్న గిరిజనేతర ప్రాంతాల్లో పరీక్షలు, నివారణ, నిర్వహణ కోసం అత్యవసర కార్యక్రమంగా దీనిని చేపట్టారు.

వ్యాధి ఎక్కువగా ఉన్న గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, అసోం, ఉత్తరప్రదేశ్, కేరళ, బీహార్, ఉత్తరాఖండ్ వంటి 17 రాష్ట్రాల్లోని 278 జిల్లాల్లో జాతీయ సికిల్ సెల్ అనీమియా నిర్మూలన కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.

కాళేశ్వరం స్కామ్ పై సిబిఐ విచారణకు ఆదేశించి చిత్తశుద్ధిని నిరూపించుకోండి.. రేవంత్ కు కిషన్ రెడ్డి సవాల్

హైదరాబాద్, జనవరి 2: ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కాళేశ్వరం ప్రాజెక్ట్ లో జరిగిన అవినీతిపై ఎప్పుడు దర్యాప్తు చేయిస్తారని రేవంత్ ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నిలదీశారు.. నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో నేడు జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ , రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండా సీబీఐ స్టేట్‌కు సంబంధించిన వ్యవహారాలపై దర్యాప్తు చేయకుండా బీఆర్ఎస్ చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఆ చట్టాన్ని తీసివేసి కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తు చేస్తుందా.. లేక బీఆర్ఎస్‌ను కాపాడుతుందా అని ప్రశ్నించారు.

కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ చేసిన అతిపెద్ద స్కామ్ అని విమర్శలు గుప్పించారు. మరీ కాళేశ్వరంపై కాంగ్రెస్ సర్కార్ ఏం చేయబోతోందని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బొమ్మ, బొరుసు అని ఎలాంటి దర్యాప్తు చేపట్టకుండా సైలెంట్ అవుతుందా అని అనుమానం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి దోషులకు శిక్ష పడాలని ఉందా.. లేదా.. ఉంటే దర్యాప్తు కోసం కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకటి కాదని నిరూపించుకోవాలని, అందుకోసం అయినా సీబీఐ దర్యాప్తు కోరాలని సూచించారు.

ఎవరైనా ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే తిరిగి అప్పగించాలి

-లేకుంటే ప్రభుత్వం తన పని తను చేసుకుంటూ పోతుంది
-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరిక

ఖమ్మం, జనవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: మద్దులపల్లి మార్కెట్ యార్డు నిర్మాణం పేరుతో మట్టి దిబ్బలను తరలించి కొంత మంది కోట్ల రూపాయల సంపాందించారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఆరోపించారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి మార్కెట్ యార్డు నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. అక్రమార్కులను వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. ఖమ్మంలో కోట్లు విలువచేసే భూమిని కబ్జా చేస్తే వారి నుంచి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆస్తి పేదలకు దక్కుతుందన్నారు. ఎవరైనా ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే తిరిగి అప్పగించాలని లేకుంటే ప్రభుత్వం తన పని తను చేసుకుంటూ పోతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం ఉత్సాహంగా నడుస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి మార్కెట్ యార్డు నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పేదవాడిని అన్ని రంగాల్లో అదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎకైక ఎజెండా అని స్పష్టం చేశారు. ప్రజలు కోరుకునేదే ప్రభుత్వం చేస్తుందన్నారు.ఎన్ని ఇబ్బందులు ఉన్నా తప్పించుకోకుండా ఇబ్బందులను అధిగమించి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని తేల్చిచెప్పారు.

ఐసియు లో చికిత్స రోగులకు కేంద్రం కీలక మార్గదర్శకాలు జారీ

న్యూ డిల్లీ జనవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎఐఐ)లో రోగులకు చికిత్సకు సంబంధించి కేంద్రం మంగళవారం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. రోగి అవసరాలను బట్టి నిర్ణయాలు తీసుకునేలా కేంద్రం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రత్యేకంగా రోగులను పరీక్షించడానికి ప్రోటోకాల్స్ అందుబాటులో ఉన్నాయి. భారత్‌లో పలు సందర్భాల్లో తీవ్ర ఆరోగ్య సమస్యలు ఉన్న సమయంలో ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్న విషయం తెలిసిందే. ఐసీయూలో రోగుల అడ్మిషన్‌కు సంబంధించి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఆసుపత్రిలో తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు, వారి బంధువులు నిరాకరించిన సందర్భంలో ఐసీయూలో చేర్చుకోలేరని తెలిపింది.ఐసీయూ అడ్మిషన్‌కు సంబంధించిన ఈ మార్గదర్శకాలను క్రిటికల్ కేర్ మెడిసిన్‌లో ప్రత్యేక అనుభవం ఉన్న 24 మంది ఉన్నత వైద్యుల ప్యానెల్ తయారు చేసింది. రోగిని ఐసీయూలో ఉంచాల్సిన వైద్య పరిస్థితుల జాబితాను ప్యానెల్ రూపొందించింది.

ప్రత్యేక పర్యవేక్షణ అవసరమయ్యే ఏ రోగికైనా క్లిష్ట అనారోగ్యం ఉన్న సందర్భాల్లో కూడా ఐసీయూ సిఫారసు చేస్తారు. ప్యానల్‌లోని నిపుణుల్లోని ఒకరు మాట్లాడుతూ.. ఐసీయూ పరిమిత వనరులున్నాయి. ప్రతి ఒక్కరినీ చేర్చుకోవడం ద్వారా, అత్యవసర కేసుల్లో రోగులు అవసరమైనప్పుడు పడకలు అందుబాటులో ఉండకపోవచ్చని.. కాబట్టి ఈ మార్గదర్శకాలు అవసరమన్నారు. దాంతో రోగి కుటుంబానికి, ఆసుపత్రి పరిపాలనకు మధ్య పారదర్శకత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.

రోగికి తదుపరి చికిత్స సాధ్యం కాని పక్షంలో, లేదంటే చికిత్స అందుబాటులో లేని సమయంలోనైనా, చికిత్స ఇచ్చినా రోగి ఆరోగ్యంపై ఫలితం చూపకపోతే రోగి మనుగడపై ప్రభావం చూపించకుంటే ఐసీయూలో ఉంచడం వృథా అని నిపుణుల బృందం మార్గదర్శకాల్లో పేర్కొంది. రోగి జీవించే అవకాశాలు లేని సమయంలో ఐసీయూల్లో చేర్చుకోకూడదని మార్గదర్శకాల్లో కేంద్రం పేర్కొంది. మహమ్మారి, విపత్తు పరిస్థితులు, వనరులు పరిమితంగా ఉన్న సమయంలో రోగిని ఐసీయూలో ఉంచడంపై తక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపింది.

సరళీకృత ధృవీకరణ పథక

ప్రజాపాలన దరఖాస్తు ఫారాలను ప్రెస్ క్లబ్‌కు ఉచితంగా అందజేసిన ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్

కరీంనగర్, జనవరి 2:(నేటినిజం ప్రతినిధి) ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు..తెలంగాణ హజ్ కమిటీ సభ్యులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, 500 ప్రజా పాలన దరఖాస్తు ఫారాలను ఉచితంగా కరీంనగర్ ప్రెస్ క్లబ్ కు మంగళవారం అందజేశారు. కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో ఈనెల 4వ తేదీన టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు తాడూరు కరుణాకర్ ఆధ్వర్యంలో నగర జర్నలిస్టుల కోసం నిర్వహించనున్న ప్రత్యేక శిబిరం కోసం స్పందించిన ఎంఐఎం నేత గులాం అహ్మద్ హుస్సేన్ తనవంతుగా 500 ప్రజా పాలన దరఖాస్తు ఫారాలను అందజేశారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ

రాజన్న సిరిసిల్ల, జనవరి 2:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మంగళవారం అయోధ్య శ్రీరాముడి పూజ అక్షితలను అయోధ్య శ్రీ రామ జన్మభూమి తీర్థాక్షేత్ర ట్రస్ట్ వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అయోధ్య శ్రీ రామ జన్మభూమి తీర్థాక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటింటికి పంపిణీ చేయడం జరుగుతుందని, భక్తులందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొని, రాములోరి అక్షింతలని, చిత్రపటాలని స్వీకరించాలన్నారు. జనవరి 15వ తేదీ వరకు అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముల వారి అక్షింతల వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

ఈనెల 4న కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్టీపీ విలీనం

హైదరాబాద్, జనవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్టీపీ విలీనంపై గత కొద్దిరోజులుగా వస్తున్న వార్తలకు ఆ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలా రెడ్డి పార్టీ విలీనంపై క్లారిటీ ఇచ్చారు. మంగళ వారం లోటస్ పాండ్‌లో ముఖ్య నేతలతో షర్మిల భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పార్టీ విలీనంపై నేతలకు స్పష్టతనిచ్చారు అధినేత్రి. ఈనెల 4న కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్టీపీ విలీనం ఖాయమని షర్మిల స్పష్టం చేశారు. రేపు సాయంత్రం కల్లా అందరూ ఢిల్లీ చేరుకోవాలని నేతలకు అధినేత్రి చెప్పారు. ఏఐసీసీలో కీలక పదవిలో ఉంటామని ముఖ్య నేతలకు షర్మిల చెప్పినట్లు సమాచారం. షర్మిల ప్రకటనతో వైఎస్సార్టీపీ విలీనంపై గత కొద్దిరోజులుగా వస్తున్న ప్రచారానికి తెరపడినట్లైంది. మరోవైపు ఇప్పటికే ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల నుంచి షర్మిలకు ఆహ్వానం అందిన విషయం తెలిసిందే. ఈ నెల 4న ఢిల్లీకి రావాలని షర్మిలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నుంచి పిలుపు వెళ్లింది. 4న ఉదయం 11 గంటలకు ఖర్గే, రాహుల్, ప్రియాంక గాంధీ సమక్షంలో షర్మిల కాంగ్రెస్‌లో చేరనున్నారు. ఆ సమయంలోనే వైఎస్సార్టీపీ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయనున్నారు. అయితే కాంగ్రెస్‌లో చేరిన తర్వాత షర్మిలకు ఏఐసీసీ పదవి ఇస్తారా? ఏపీ పీసీసీ పదవి ఇస్తారా అన్న దానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. షర్మిలకు పీసీసీ అధ్యక్ష పదవి వైపే రాహుల్ మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఏఐసీసీ, సీడబ్ల్యుసీలో ఏదైనా ఒక పదవి ఇచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. మరి షర్మిలకు ఏ పదవి రాబోతుంది అనే జనవరి 4 వరకు వేచి చూడాల్సిందే..

బొగ్గు ఉత్పత్తి డిసెంబర్, 2023లో 10.75% వృద్ధితో, 92.87 మిలియన్ టన్నులకు చేరుకుంది

న్యూఢిల్లీ, జనవరి 2:బొగ్గు మంత్రిత్వ శాఖ డిసెంబర్ 2023లో మొత్తం బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన పెరుగుదలను సాధించింది, ఇది 92.87 మిలియన్ టన్నుల (ఎం టీ)కి చేరుకుంది, అంతకుముందు సంవత్సరం 83.86 ఎం టీ గణాంకాలను ఇది అధిగమించి 10.75% పెరుగుదలను సూచిస్తుంది. కోల్ ఇండియా లిమిటెడ్ (సి ఐ ఎల్) డిసెంబర్ 2022లో 66.37 ఎం టీ ఉత్పత్తితో పోలిస్తే 8.27% వృద్ధితో 2023 డిసెంబర్ నెలలో 71.86 ఎం టీ కి పెరిగింది. సంచిత బొగ్గు ఉత్పత్తి (డిసెంబర్ 2023 వరకు) ఎఫ్ వై' 22-23లో అదే కాలానికి 608.34 ఎం టీ తో పోలిస్తే ఎఫ్ వై' 23-24లో 12.47 శాతం వృద్ధి తో 684.31ఎం టీ కి పెరిగింది. డిసెంబర్ 2023లో బొగ్గు పంపిణీ 86.23 ఎం టీ కి చేరుకుంది, ఇది డిసెంబర్ 2022లో నమోదైన 79.58 ఎం టీతో పోలిస్తే 8.36% వృద్ధి రేటుతో చెప్పుకోదగ్గ పురోగతిని ప్రదర్శిస్తోంది. కోల్ ఇండియా లిమిటెడ్ (సి ఐ ఎల్) డిస్పాచ్ డిసెంబర్ 2023లో 66.10 ఎం టీ గా ఉంది, ఇది డిసెంబర్ 2022లో 62.66 ఎం టీ తో పోలిస్తే 5.49% వృద్ధిని సూచిస్తుంది. సంచిత బొగ్గు పంపిణీ (డిసెంబర్ 2023 వరకు) 11.36 % వృద్ధితో ఎఫ్ వై' 22-23లో సంబంధిత కాలంలో 637.40 ఎం టీ తో పోలిస్తే ఎఫ్ వై' 23-24లో 709.80 ఎం టీ కి గణనీయంగా పెరిగింది. బొగ్గు రంగం అపూర్వమైన ప్రగతిని కనబరిచింది. ఉత్పత్తి, పంపకం మరియు స్టాక్ స్థాయిలు చెప్పుకోదగిన వృద్ధిని నమోదు చేశాయి. ఈ వృద్ధికి బొగ్గు పిఎస్‌యులు కారణమని చెప్పవచ్చు ఇవే ప్రగతి పథం లో ఉన్నతికి కీలక పాత్ర పోషించాయి. ఇది బొగ్గు సరఫరా గొలుసు యొక్క అంకితభావాన్ని నొక్కి చెబుతూ, దేశవ్యాప్తంగా బొగ్గును నిరంతరాయంగా పంపిణీ చేస్తుంది. బొగ్గు మంత్రిత్వ శాఖ ఇందన విద్యుత్ శక్తి రంగానికి నమ్మకమైన మరియు నిలకడైన నిరంతరాయ సరఫరాను నిర్ధారిస్తూ సుస్థిరమైన బొగ్గు ఉత్పత్తి మరియు పంపిణీ వృద్ధి కి తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.

అయోధ్య రామ్ కి జై.. జైశ్రీరామ్ నినాదాలతో మర్మోగిన శ్రీ వెంకటేశ్వర కాలనీ...

-కాలనీలోకన్నుల పండుగగా అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ...
-అయోధ్య రామ మందిరం హిందూ బంధువుల 500 ఏళ్ల కళ....
-దేవాలయ కమిటీ అధ్యక్షుడు చిందం నరసయ్య, శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర..

కరీంనగర్, జనవరి 2:(నేటినిజం ప్రతినిధి) తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ రామ సాయి శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణం , కాలనీ వాడలు అయోధ్య రామ్ కి జై.. జై శ్రీరామ్ నినాదాలతో మారుమోగాయి. అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు, శ్రీరామ చిత్రపటాలు ,కరపత్రాల కు ?శ్రీ రామ సాయి, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం రోజున వేద పండితులు శ్రీ తిరునగరి చక్రధర స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీ మహిళల మంగళహారతుల తో, చప్పులతో , రామ భక్తుల కీర్తనా లతో కాలనీలోని పలు ప్రాంతాల మీదుగా అక్షింతలతో శోభాయాత్ర , ఇంటింటికి అయోధ్య రాముడి అక్షింతలపంపిణీ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ రామ సాయి శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు చిందం నరసయ్య, శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర లు మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిరం నిర్మాణం అనేది హిందువుల కళ అని తెలిపారు. నేడు ఆ కళ నెరవేరే సమయం ఆసన్నమైందన్నారు. ఇట్టి మందిర నిర్మాణం కోసం 500 ఏళ్లుగా ఎన్నో పోరాటాలు, త్యాగాలు జరిగాయని, నేడు ఆ చిరకాల స్వప్నం నెరవేరే సమయం ఆసన్నమైందన్నారు. అయోధ్యలో ఈనెల 22న భవ్య రామ మందిరం ప్రారంభమవుతుందని, ప్రాణ ప్రతిష్టతో అయోధ్య రాముడు కొలువుతీరుతున్న ఆరోజును ప్రతి హిందూపండగలనిర్వహించుకోవాలన్నారు. ముఖ్యంగా అక్షింతలను దేవుని పూజా మందిరంలో పెట్టుకోని ,. మన ఇంట్లో తయారు చేసుకొన్న అక్షతలకు అయోధ్య నుండి వచ్చిన వాటిని కలుపుకొని శుభకార్యాలకు వినియోగించుకోవాలని సూచించారు. అలాగేజనవరి 22 అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ట రోజున ఇంటి ముందు కనీసం 5 దీపాలు వెలిగించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్, దేవాలయ కమిటీ ప్రతినిధులు సిరిపురం శ్రీనివాస్ , శంకర్ శర్మ , సుధాకర్ రెడ్డి, దామోదర చారి , వకులాభరణం శ్రీధర్ ,కొత్తూరి శ్రీనివాస్, చిందం అంజి, జస్వంత్, స్థానిక మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మన దేశ ప్రజలు మరియు మన దేశ నాగరకత ఎల్లవేళల జ్ఞానం చుట్టూరా పరిభ్రమిస్తూ వస్తున్నాయి- ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 2:తమిళ నాడు లోని తిరుచిరాపల్లి లో భారతిదాసన్ విశ్వవిద్యాలయం యొక్క 38 వ స్నాతకోత్సవాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న ప్రసంగించారు. విశ్వ విద్యాలయం లో ప్రతిభా వంతులు అయిన విద్యార్థుల కు పురస్కారాల ను కూడా ఆయన ప్రదానం చేశారు.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, భారతిదాసన్ విశ్వవిద్యాలయం యొక్క 38 వ స్నాతకోత్సవం క్రొత్త సంవత్సరం అయిన 2024 లో తాను పాలుపం చుకొంటున్న ఒకటో సార్వజనిక సమావేశం అయినందువల్ల అది ఎంతో విశిష్టమైంది గా ఉందని వ్యాఖ్యానించారు. సుందరమైన తమిళ నాడు రాష్ట్రంలో, మరి ఈ రాష్ట్రం యొక్క యువతీ యువకుల మధ్య కు తాను రావడం పట్ల ఆయన ఆనం దాన్ని వ్యక్తం చేశారు. భారతిదాసన్ విశ్వవిద్యాలయం లో పట్టభద్రులు అవుతున్న విద్యార్థుల కు, వారి గురువుల కు మరియు వారి తల్లితండ్రుల కు హృదయ పూర్వక అభినందనల ను ప్రధాన మంత్రి తెలియజేస్తూ, ఈ కార్యక్రమం లో పాల్గొంటున్న ఒకటో ప్రధాన మంత్రి తాను కావడం తనకు సంతృప్తి గా ఉందన్నారు.

ఒక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి అంటే సాధారణం గా చట్టపరమైన ప్రక్రియ ను అనుసరి ంచడం జరుగుతుంది; మరి క్రమం గా క్రొత్త కళాశాలల ను ఆ విశ్వవిద్యాలయాని కి అనుబంధం చేయడం పరిపాటి; ఆ విధం గా విశ్వవిద్యాలయం వృద్ధి చెందుతుంది, అయితే భారతిదాసన్ విశ్వవిద్యాల యాన్ని ఏర్పాటు చేయడం కోసం మరియు అనేక రంగాల లో ప్రభావాన్ని ఆ విశ్వవిద్యాలయం ప్రసరించడం కోసం- అప్పటికే నడుస్తున్న అనేక ప్రఖ్యాత కళాశాలల ను ఒక చోటు కు చేర్చడం జరిగింది అని ప్రధాన మంత్రి అన్నారు.

"మన దేశ ప్రజలు మరియు మన దేశ నాగరకత ఎల్లవేళ ల జ్ఞానం కేంద్ర బిందువు గా విస్తరించడం జరిగింది'' అని ప్రధాన మంత్రి అన్నారు. నాలంద మరియు తక్షశిల వంటి ప్రాచీన విశ్వవిద్యాలయాల ను గురించి ఆయన ఈ సందర్భం లో ప్రస్తావించారు. కాంచీపురం, గంగైకొండ చోళపురం మరియు మదురై లను గురించి కూడా ఆయన ప్రస్తావించి, అవి గొప్ప గొప్ప విశ్వవిద్యాలయాల కు నిలయం అయ్యాయి, ప్రపంచవ్యాప్తం గా విద్యార్థులు తరచు గా అక్కడ కు వచ్చే వారు అన్నారు.

స్నాతకోత్సవాన్ని నిర్వహించడం అనేది ప్రాచీన భావన అని ప్రధాన మంత్రి చెప్తూ, తమిళ్ సంగమాన్ని గురించిన ఉదాహరణ ను ఇచ్చారు; తమిళ్ సంగమం లో కవులు మరియు మేధావులు విశ్లేషణ కోసం ప్రభుత్వాన్ని మరియు సాహిత్యాన్ని సమర్పించారు. దీనితో ఆయా రచనల కు ఒక విశాల సమాజం గుర్తింపు దక్కేందుకు వీలు ఏర్పడింది అని ప్రధాన మంత్రి అన్నారు. ఇదే తర్కాన్ని విద్య రంగం లో మరియు ఉన్నత విద్య రంగం లో ఈ రోజు కు కూడా ను అవలంబించడం జరుగుతోందని ప్రధాన మంత్రి అన్నారు. "జ్ఞానం యొక్క మహా చారిత్రక సంప్రదాయం లో యువ విద్యార్థులు ఒక భాగం గా ఉన్నారు." అని ఆయన అన్నారు.

దేశ ప్రజల కు దిశ ను చూపెట్టడం లో విశ్వవిద్యాలయాల పాత్ర ను గురించి ప్రధాన మంత్రి చెప్తూ, చైతన్యశీలం అయినటువంటి విశ్వవిద్యాలయాలు ఉన్న కారణం గా దేశ ప్రజలు మరియు నాగరకత ఏ విధం గా హుషారు గా మారినదీ వివరించారు. దేశం దాడి కి గురి అయినప్పుడల్లా ఆ దేశం లో జ్ఞాన వ్యవస్థ ను లక్ష్యం గా చేసుకోవడం జరిగింది అని కూడా ఆయన చెప్పారు. మహాత్మ గాంధీ, పండిత్ శ్రీ మదన్ మోహన్ మాలవీయ మరియు సర్ శ్రీ అన్నామలై చెట్టియార్ లను గురించి ప్రధాన మంత్రి పేర్కొని, వారు 20వ శతాబ్దం మొదట్లోనే విశ్వవిద్యాల యాల ను ఆరంభించారు. ఆ విశ్వవిద్యాలయాలు స్వాతంత్ర్య పోరాటం కాలం లో జ్ఞానాని కి మరియు జాతీయవాదాని కి కేంద్రాలు గా మారాయి అని తెలిపారు. అదే విధం గా భారతదేశం యొక్క ఉన్నతి కి వెనుక ముఖ్య పాత్ర ను పోషించిన అంశాల లో భారతదేశం విశ్వవిద్యాలయాల వృద్ధి కూడా ఒక అంశం అని ప్రధాన మంత్రి అన్నారు. ఆర్థిక వృద్ధి లో భారతదేశం రికార్డుల ను నెలకొల్పుదాన్ని గురించి, భారతదేశం ప్రపంచం లో అత్యంత వేగం గా వృద్ధి చెందుతున్న అయిదో ఆర్థిక వ్యవస్థ గా రూపొందడాన్ని గురించి మరియు భారతదేశం లోని విశ్వవిద్యాలయాలు ఇది వరకు ఎన్నడు లేనంత ఎక్కువ సంఖ్య లో గ్లోబల్ ర్యాంకింగు ను చేజిక్కించుకోవడాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావించారు.

విద్య యొక్క పరమార్థం ఏమిటి? మరి పండితుల కేసి సమాజం ఏ విధం గా దృష్టి ని సారిస్తుంది అనే విషయాల ను గురించి దీర్ఘం గా ఆలోచన చేయండంటూ యువ విద్యార్థుల ను ప్రధాన మంత్రి కోరారు. మన చుట్టు ప్రక్కల ఉన్న వాతావరణం తో సద్భావన ను కలిగి ఉంటూ మనుగడ ను సాగించడం ఎలా గన్న విషయాన్ని విద్య ఏ విధం గా బోధిస్తుందో తెలిపిన గురుదేవులు శ్రీ రబీంద్రనాథ్ టాగోర్ మాటల ను ప్రధాన మంత్రి ఈ సందర్భం లో ఉదాహరించారు. విద్యార్థులు వారు ఈ రోజు న చేరుకొన్న స్థితి లో యావత్తు సమాజం పోషించినటువంటి ఒక భూమిక ఉందని ఆయన పేర్కొంటూ, వారు తిరిగి సమాజాని కి ఇవ్వవలసి ంది ఎంతో ఉంది, వారు ఒక ఉత్తమమైనటువంటి సమాజాన్ని మరియు ఒక ఉత్తమమైనటువంటి దేశాన్ని నిర్మించాలి అని ఆయన సూచించారు. "ఒక రకం గా ఇక్కడ గుమికూడిన ప్రతి ఒక్క పట్టభద్రుడు/ ప్రతి ఒక్క పట్టభద్రురాలు 2047 వ సంవత్సరాని కల్లా అభివృద్ధి చెందిన భారతదేశాన్ని ఆవిష్కరించడానికి వారి వంతు తోడ్పాటు ను అందించవచ్చును." అని ప్రధాన మంత్రి అన్నారు.

దేశ చరిత్ర లో ఇప్పటి నుండి 2047 వ సంవత్సరం వరకు ఉన్న కాలాన్ని అత్యంత ముఖ్యమైన కాలం గా మార్చగలిగిన దక్షత యువజనుల లో ఉందన్న తన విశ్వాసాన్ని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. 'ధైర్యం, సాహసాలు కలిగినటువంటి నూతన ప్రపంచాన్ని మనం కలసికట్టు గా ఏర్పరచుదాం' అనే విశ్వవిద్యాలయం యొక్క ఆదర్శ వాక్యాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, ఆ కోవ కు చెందిన ప్రపంచాన్ని భారతదేశం లోని యువత ఇప్పటికే రూపొందిస్తున్నారు అని పేర్కొన్నారు. మహమ్మారి కాలం లో టీకామందుల ను తయారు చేయడం లో, చంద్రయాన్ లో, ఇంకా 2014 వ సంవత్సరం లో 4000 లుగా ఉన్న పేటెంట్ ల సంఖ్య ను ప్రస్తుతం దాదాపు గా 50,000 లకు వృద్ధి చెందడం లో భారతదేశం లోని యువ జనుల తోడ్పాటు ను గురించి ఆయన వివరించారు. మానవ విజ్ఞాన శాస్త్రాల ను అధ్యయనం చేసిన భారతదేశం యొక్క విద్యార్థులు భారతదేశం గాథ ను ఇది వరకు ఎరుగని విధం గా కళ్ళ కు కడుతున్నారు అని కూడా ఆయన అన్నారు. క్రీడాకారులు/ క్రీడాకారుల, సంగీత కారుల, కళాకారుల యొక్క కార్యసాధనల ను గురించి సైతం ఆయన ప్రముఖం గా ప్రస్తావించారు. "ప్రతి ఒక్క రంగం లోను ఒక క్రొత్త ఆశ తో మీకేసి ప్రతి ఒక్కరు దృష్టి సారిస్తున్నటువంటి ప్రపంచం లోకి మీరు అడుగు పెడుతున్నారు సుమా" అని ఆయన అన్నారు.

"యువత అంటేనే శక్తి అని అర్థం. యువత అంటే వేగం గాను, నేర్పు తోను మరియు విస్తృత స్థాయి లోను పని చేయగలిగినటువంటి దక్షత అని కూడా అర్థం" అని ప్రధాన మంత్రి అన్నారు. విద్యార్థుల తో అంతే వేగం తో, అంతే విస్తృతి తో తులతూగడం కోసం ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాల లో పాటుపడుతోందని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. దేశం లో విమానాశ్రయాల ను 74 నుండి సుమారు 150 కి రెట్టింపు చేయడాన్ని గురించి; అన్ని ప్రధానమైన ఓడరేవుల లో సరకు హేండిలింగ్ కెపాసిటీ ని రెండింతలు గా చేయడాన్ని గురించి; హైవే ల నిర్మాణ వేగాన్ని, హైవేల నిర్మాణ స్థాయి ని రెట్టింపు చేయడాన్ని గురించి; 2014 వ సంవత్సరం లో 100 కు లోపు ఉన్న స్టార్ట్-అప్స్ యొక్క సంఖ్య కాస్తా దాదాపు గా ఒక లక్ష కు వృద్ధి చెందడాన్ని గురించి ప్రధాన మంత్రి తెలిపారు. ముఖ్యమైన ఆర్థిక వ్యవస్థ లు గా పేరొందిన దేశాల తో అనేక వ్యాపార ఒప్పందాల ను భారతదేశం కుదుర్చుకోవడం, తద్వారా భారతదేశం యొక్క వస్తువుల కు మరియు సేవల కు సరిక్రొత్త బజారులు అందుబాటు లోకి రావడం సహా యువత కు లెక్కపెట్టలేనన్ని అవకాశాల ను సృష్టిస్తూ ముందుకు పోవడం గురించి కూడా ఆయన మాట్లాడారు. జి-20 వంటి సంస్థల ను బలోపేతం చేయడం లో, జలవాయు పరివర్తన పై పోరాడడం లో, ప్రపంచ సరఫరా వ్యవస్థ లో మరింత పెద్దదైన పాత్ర ను పోషించడం లో, ఇతరేతర ప్రపంచ స్థాయి పరిష్కారాల లో పాలుపంచుకోవలసింది గా భారత దేశాన్ని ఆహ్వానించడం జరుగుతోందని ఆయన అన్నారు. "స్థానిక అంశాల మరియు ప్రపంచ అంశాల ను బట్టి చూస్తే, భారతదేశం లో యువతీ యువకుల కు అనేక విధాలు గా ఇది అత్యుత్తమమైనటువంటి కాలం గా ఉంది" అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. ఈ కాలాన్ని వీలైనంత ఎక్కువ గా వినియోగించుకోవలసింది గాను మరియు దేశాన్ని సరిక్రొత్త శిఖరాల కు చేర్చవలసింది గాను విద్యార్థుల కు ఆయన విజ్ఞప్తి చేశారు. విశ్వవిద్యాలయం యొక్క ప్రయా ణం ఈ రోజు తో ముగింపున కు వస్తోంది అని ప్రధాన మంత్రి చెప్తూ, నేర్చుకోవాలన్న ప్రయాణానికి ముగి ంపు అంటూ ఉండదు అని నొక్కి చెప్పారు. "ఇప్పుడిక జీవనమే మీకు గురువు అవుతుంది" అని ఆయన అన్నారు. నిరంతరం నేర్చుకొంటూ ఉండాలి అనే భావన ను అలవరచుకొని అప్‌లర్నింగ్, రీస్కిలింగ్, అప్‌స్కిలింగ్ లలో ముందస్తు గా చొరవ ను తీసుకోవడం ముఖ్యం అని ఆయన స్పష్టం చేశారు. "శరవేగం గా మారుతున్నటువంటి ప్రపంచం లో, అయితే మీరు మార్పునకు చోదక శక్తి గా ఉండడమో లేదా మార్పు మిమ్మల ను ముందుకు తీసుకుపోవడమో జరుగుతుంది" అని చెప్తూ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ తన ప్రసంగాన్ని ముగించారు.

ఎండీఎన్ఐవై ఆధ్వర్యంలో జరిగిన సూర్య నమస్కారాల ప్రదర్శనలో పాల్గొన్న వందలాది మంది యోగా ఔత్సాహికులు

న్యూఢిల్లీ, జనవరి 2:ఆయుష్ మంత్రిత్వ శాఖకు చెందిన మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా (ఎండీఎన్ఐవై) ఈరోజు సామూహిక సూర్య నమస్కారాల ప్రదర్శన నిర్వహించింది. ఎండీఎన్ఐవై లో జరిగిన కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన వందలాది మంది యోగా ఔత్సాహికులు పాల్గొన్నారు. ఆయుష్ మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ సత్యజిత్ పాల్, ఎండీఎన్ఐవై డైరెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి భరద్వాజ్ ,ఉన్నతాధికారులు, సిబ్బంది, ఎండీఎన్ఐవై విద్యార్థులు, యోగా ఔత్సాహికులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆసనం, ప్రాణాయామం, ధ్యాన పద్ధతులు మిళితం చేసి చేసే సూర్య నమస్కారాలు ఒక ఆధ్యాత్మిక అభ్యాసం. సూర్య నమస్కారంలో ప్రతి అడుగు ఒక ప్రత్యేక మంత్రాన్ని కలిగి ఉంటుంది. ప్రతి మంత్రం ప్రాణశక్తి (ప్రాణం) పై ప్రత్యక్ష శక్తిని కలిగి ఉంటుంది. సూర్యనమస్కారాలను క్రమం తప్పకుండా అభ్యసించడం వల్ల మానసిక, శారీరక రంగాల్లో సమతుల్య శక్తి వ్యవస్థ అభివృద్ధికి దారితీస్తుంది. కండరాలు, అవయవాలను ఉత్తేజపరుస్తుంది. సూర్య నమస్కారం ఏకాగ్రత, మానసిక ప్రశాంతత కలిగించడానికి కండరాలు , అవయవాలను ప్రేరేపిస్తుంది.

ఆయుష్ మంత్రిత్వ శాఖ 2023 జనవరి 1 నుంచి 14 (దక్షిణాయనం నుంచి ఉత్తరాయణం లోకి సూర్యుడు ప్రవేశించే మకర సంక్రాంతి రోజు) వరకు భారతదేశం అంతటా ఏకకాలంలో 108 చోట్ల సూర్య దేవాలయాలలో సామూహిక సూర్య నమస్కారాల ప్రదర్శన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించింది. దీనికి కొనసాగింపుగా ఆయుష్ మంత్రిత్వ శాఖ రెండవ సామూహిక సూర్య నమస్కారాల ప్రదర్శన ప్రారంభించింది.

సూర్య నమస్కారం అనేది శరీరం, మనస్సు సమన్వయంతో 12 దశలలో చేసే 8 ఆసనాల సమాహారం. దీన్ని ఉదయాన్నే (సూర్యోదయం) చేయడం మంచిది.

ఎండీఎన్ఐవై ఆధ్వర్యంలో 500 మందికి పైగా యోగా సాధకులు సూర్యనమస్కారాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని దూరదర్శన్ ప్రసారం చేసింది. ఆయుష్ మంత్రిత్వ శాఖ, ఎండీఎన్ఐవై వివిధ సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రసారం అయ్యింది.

2024 సంవత్సరానికి గానూ కంప్యూటర్ సైన్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో బి టెక్ కోసం మొదటి రౌండ్ అడ్మిషన్స్ కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్న న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ

హైదరాబాద్, జనవరి 2: ప్రారంభ ఇన్‌టేక్ రౌండ్ నుండి ఔటు టాప్ స్కోరర్‌లు మొదటి-సంవత్సరం ట్యూషన్ ఫీజుపై అదనపు స్కాలర్‌షిప్ పొందే అవకాశాన్ని పొందుతారు. మొత్తం 4 సంవత్సరాల పాటు మహిళా అభ్యర్థులకు యంగ్ విమెన్ స్కాలర్‌షిప్ఎంఐటి , డ్యూక్ విశ్వవిద్యాలయం నుండి అంతర్జాతీయ అధ్యాఐ కులు మరియు అమెజాన్, గూగుల్ మరియు మరిన్నింటి నుండి టెక్ లీడర్‌లు హాజరు కావటం వల్ల మరింతగా అభ్యసించే అవకాశం. అంతర్జాతీయ అధ్యయన పర్యటనలకు వెళ్లవచ్చు మరియు సింగపూర్ , సిలికాన్ వ్యాలీలో కొన్నింటికి నిధులతో కూడిన సమావేశాలకు హాజరుకావొచ్చు. ప్రారంభ ఇన్‌టేక్ రౌండ్ ద్వారా, దరఖాస్తుదారులు పలు స్కాలర్‌షిప్‌లను పొందవచ్చు మరియు వారి ప్రవేశ అవకాశాలను పెంచుకోవచ్చు. ఎన్ఎస్ఏటి , ఇంటర్వ్యూ స్కోర్లు, జేఈఈ, సీబీఎస్ ఈ, కెవిపివై మరియు ఒలింపియాడ్స్ ప్రదర్శన ఆధారంగా, విద్యార్థులు ట్యూషన్ ఫీజు కోసం 100% మెరిట్ ఆధారిత స్కాలర్‌షిప్‌లను పొంద వచ్చు.

ఎక్కువ మంది విద్యార్థులను వారి విద్యా లక్ష్యాలను సాధించడానికి గానూ , ప్రోత్సహించడానికి గానూ ఈ ప్రోగ్రామ్ అదనంగా మొత్తం 4 సంవత్సరాలలో మహిళా విద్యార్థులకు ట్యూషన్ ఫీజుపై అధిక స్కాలర్‌షిప్‌ను అందిస్తుంది. కోర్సు యొక్క ఖచ్చితమైన క్యూరేటెడ్ పాఠ్యాంశాలు వ్యక్తులు విమర్శనాత్మకంగా ఆలోచించడానికి, సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి మరియు పరిశ్రమలో విజయాన్ని నిర్ధారించే వేగవంతమైన సాంకేతిక మొదటి వాతావరణంలో వృద్ధి చెందడానికి రూపొందించబడింది. 2000+ నియామక భాగస్వాములతో, న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులకు అగ్రశ్రేణి కంపెనీలతో ఆచరణాత్మక అనుభవాన్ని పొందడానికి ప్లేస్‌మెంట్ సహాయం మరియు 6-నెలల పరిశ్రమ సంబంధిత ఇంటర్న్‌షిప్‌లను అందిస్తుంది. 3000+ కు పైగా న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఎస్ టి) పూర్వ విద్యార్థులు వార్షికంగా 5-40 లక్షలు ప్లేస్‌మెంట్ ప్యాకేజీతో అగ్రశ్రేణి కంపెనీల్లో పనిచేస్తున్నారు. ఢిల్లీ ఎన్సిఆర్ లో ఉన్న ఈ కోర్సు విద్యార్థులకు నిధులతో కూడిన అంతర్జాతీయ అధ్యయన పర్యటనలు మరియు సమావేశాలు, ఎంఐటి , డ్యూక్ విశ్వవిద్యాలయం నుండి అంతర్జాతీయ ఫ్యాకల్టీ నుండి తరగతులు మరియు అమెజాన్ , గూగుల్ మరియు మరిన్నింటి నుండి టెక్ లీడర్‌లతో గ్లోబల్ ఎక్స్‌పోజర్‌కు అవకాశాలను అందిస్తుంది. ఎన్ఎస్ టి విద్యార్థులు ప్రపంచంలోనే అత్యధికంగా కోరుకునే విద్యార్థుల కోడింగ్ పోటీ- ఐసిపిసి (ఇంటర్నేషనల్ కాలేజియేట్ ప్రోగ్రామింగ్ కాంటెస్ట్)ను పరిశ్రమ నిపుణుల మార్గదర్శకత్వంలో, తమ మొదటి సెమిస్టర్‌లోనే భారతదేశంలోని అగ్రశ్రేణి కళాశాలలను అధిగమించి మరీ సత్